


## చేతిలో మొక్కజొన్న, వరి, సజ్జ కంకులతో..

# తెలంగాణ తల్లి రూపం ఇదే!

- సగటు మహిళను దృష్టిలో పెట్టుకొని తయారు చేశామంటున్న ప్రభుత్వ వర్గాలు
- విగ్రహం కింద గద్దెపై బిగించిన పిడికిలి చిత్రీకరణ
- సచివాలయ ప్రాంగణానికి తరలించిన 17 అడుగుల విగ్రహం

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 06: తెలం గాణ తల్లి విగ్రహం నమూనా బహిర్గత మైంది. ఈ నెల 9న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సచివాలయ ప్రాంగణం లో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్క రించనున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక తెలంగాణ తల్లి విగ్రహం నమూనాను మార్చింది. అయితే ఈ విగ్రహం ఎలా ఉంటుందనే సస్పెన్స్ ఈరోజు వీడింది.బంగారు అంచుతో కూడిన పచ్చటి చీర, ఎరుపురంగు జాకెట్, నుదుటన తిలకంతో తెలం గాణ తల్లిని రూపొందించారు. తెలంగాణ తల్లి విగ్రహం చేతిలో మొక్క జొన్న, వరి, సజ్జ కంకులు ఉన్నాయి. విగ్రహం కింద గద్దెపై బిగించిన పిడికి లిని చిత్రీకరించారు. తెలంగాణ సగటు మహిళను దృష్టిలో ఉంచుకొని తెలం గాణ తల్లిని రూపొందించినట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. జవహర్ లాల్ నెహ్రూ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ ప్రొఫెసర్ గంగాధర్ ఈ చిత్రానికి రూపకల్పన చేశారు. ప్రముఖ శిల్పి రమణారెడ్డి బృందం కాంస్య విగ్రహాన్ని తయారు చేసింది. 17 అడుగుల ఈ విగ్రహాన్ని ఇప్పటికే సచివాలయ ప్రాంగణానికి తరలించారు.



## తెలంగాణ కాంగ్రెస్ ఎంపీ సీటు దగ్గర అంటూ చైర్మన్ వ్యాఖ్యలు

# రాజ్యసభలో నోట్ల కట్టలు

ఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 06: పెద్దల సభ రాజ్యసభలో నోట్ల కట్టల కలకలం.. డబ్బుల కట్టలు సభలో దొరికాయంటూ సిబ్బంది.. చైర్మన్ దృష్టికి తీసుకెళ్లటంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. 2024, డిసెంబర్ 5వ తేదీన.. సభ ముగిసిన తర్వాత తనిఖీల్లో భాగంగా.. రాజ్యసభ సిబ్బందికి.. సీటు నెంబర్ 222 దగ్గర నోట్ల కట్టలు కనిపించాయి. ఈ సీటు తెలంగాణ రాష్ట్రం నుంచి రాజ్యసభకు ఎంపిక అయిన ఎంపీ అభిషేక్ మనుసింగ్ ది కావటంపై.. ఇప్పుడు ఈ అంశంపై సంచలనంగా మారింది.రాజ్య సభలో నోట్ల కట్టలు తీవ్ర కలకలం రేపాయి. శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో భాగంగా ప్రస్తుతం ఉభయ సభల్లో కార్యకలాపాలు జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే 2024, డిసెంబర్ 5వ తేదీ గురువారం రాజ్య సభలో భద్రతా సిబ్బందికి రూ.500 నోట్ల కట్టలు లభ్యం అయ్యాయి. సభ ముగిసిన తర్వాత రోజు వారీ భద్రతా తనిఖీల్లో భాగంగా సెక్యూరిటీకి ఈ నోట్ల కట్టలు దొరికాయి. ఈ విషయాన్ని రాజ్య సభ చైర్మన్ జగదీప్ ధన్ ధృకర్ వీకరించారు.

2వ పేజీలో...



## ఖర్గే, మోడీ నవ్వులు!

## పార్లమెంట్ ఆవరణలో ఆసక్తికర

# సన్నివేశం

ఢిల్లీ యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 06: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ వర్ధంతి సందర్భంగా పార్లమెంట్ ఆవరణలో మహాపరినిర్వాణ్ దివాస్ కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా ప్రధాని మోడీ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ క్రమంలో ఓ ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. ప్రధాని మోడీ, కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే పరస్పరం పలకరించుకొని నవ్వుతూ మాట్లాడుకున్నారు. మొదట ఖర్గే ప్రధాని మోడీ వద్దకు వచ్చి షేక్ హ్యాండ్ ఇచ్చారు. అనంతరం ఇరువురు ముచ్చటించారు. ఖర్గే చెప్పిన ముచ్చట విని ప్రధాని మోడీతో పాటు అందరూ సరదాగా నవ్వారు. ఒకరిపై ఒకరు తీవ్ర విమర్శలు గుప్పించుకునే నాయకులు ఇలా సంతోషంగా ఉండటం అందరి దృష్టిని ఆకర్షించింది. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. అంబేడ్కర్‌కు నివాళులు అర్పించిన వారిలో ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, విపక్ష నేతలు ఉన్నారు.

- దళితుల అభివృద్ధికి సైతం ఈ ప్రభుత్వం వ్యతిరేకం
- దళిత బంధు పెంచి ఇస్తామంటూ హామీ ఇచ్చి మోసం
- అసెంబ్లీ సమావేశాలను కనీసం నెల రోజులపాటు నిర్వహించాలి
- భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



## విద్యార్థుల్ని మేము ఎవరెస్ట్ ఎక్కిస్తుంటే, ప్రభుత్వం

# పాడె ఎక్కిస్తోంది

హైదరాబాద్,యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 06: అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా భారత రాష్ట్ర సమితి ) వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు. "అంబేద్కర్ వారసత్వం, లెగసీ సమాజానికి తెలియకూడదనే దురుద్దేశంతో, అంబేద్కర్ వ్యతిరేక ఆలోచనా విధానంతో ఆయన వర్ధంతిని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించడం లేదు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా అతిపెద్ద అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్ర ప్రభుత్వం కనీసం పూలమాల కూడా వెయ్యట్లేదు. దళితులందరికీ సమాజంలోని ప్రజలందరికీ స్ఫూర్తినిచ్చే అంబేద్కర్ భారీ విగ్రహాన్ని ఎందుకు నిర్లక్ష్యం చేస్తుందో రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పాలి.

2వ పేజీలో...



## వివక్షకు వ్యతిరేకంగా జీవితాంతం పోరాడిన

# మహనీయుడు

### అంబేడ్కర్ దేశానికి అందించిన సేవలు అసాధారణం బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ : మాజీ సీఎం కేసీఆర్

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 06: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ వర్ధంతి సందర్భంగా దేశానికి వారందించిన సేవలను, అనితర సాధ్యమైన కృషిని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్మరించుకున్నారు. దేశ స్వాతంత్ర్య అనంతరకాలంలో ప్రపంచానికే ఆదర్శవంతమైన స్వయంపాలన కోసం రాజ్యాంగాన్ని అందించారని తెలిపారు. ఆర్థిక సామాజిక రాజకీయ సాంస్కృతిక తదితర రంగాల్లో అణగారిన వర్గాలకు సమాన వాటా సమన్యాయం దక్కేలా రాజ్యాంగాన్ని పొందుపరచడం లో బాబాసాహెబ్ కనబరిచిన దార్శనికత మహోన్నతమైన దని కేసీఆర్ కొనియాడారు. దేశంలో రాష్ట్రాల ఏర్పాటులో భాగంగా అంబేద్కర్ పొందుపరిచిన ఆర్టికల్ 3, ఈ దిశగా వారి దార్శనికత, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు మార్గం చూపిందని గుర్తు చేశారు. వారి విశేష కృషిని, వారు అందించిన స్ఫూర్తిని చాటేందుకు ప్రపంచంలోనే అత్యంత మహోన్నతమైన రీతిలో వారి స్ఫురద్రూపాన్ని తెలంగాణాలో అత్యంత ఎత్తయిన విగ్రహం గా నిలుపుకున్నామన్నారు. దేశ పాలనకు తన రాజ్యాంగం ద్వారా బాటలు వేసిన బీఆర్ అంబేడ్కర్ ఘనమైన కీర్తిని చాటేందుకు దేశ చరిత్రలోనే మునుపెన్నడూ లేనివిధంగా తెలంగాణ పాలనా భవనానికి 'డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ తెలంగాణ స్టేట్ సెక్రటేరియట్' అని పేరు పెట్టుకున్నామని తెలిపారు.

2వ పేజీలో...



2వ పేజీలో...

# రాష్ట్రంలో అద్భుతంగా కాంగ్రెస్ పాలన

### ఓర్వలేక బీఆర్ఎస్ ఇష్టం వచ్చినట్టుగా మాట్లాడుతుంది డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 06: డిసెంబర్ 9న తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు కానుంది. బీఆర్ఎస్ నేతల విమర్శలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన చాలా అద్భుతంగా కొనసాగుతోందని..

- తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వంలో పూర్తి స్వేచ్ఛ
- పోలీసులపై ఎటువంటి ఒత్తిడి లేకుండా కాంగ్రెస్ పాలన
- సైబర్ నేరాలను అరికట్టడంలో ప్రభుత్వ సహకారం
- పైరవీలు లేకుండా పోలీస్ శాఖలో బదిలీల, పదోన్నతులు
- ప్రజా పాలన విజయోత్సవాలలో సిఎం రేవంత్ రెడ్డి



2వ పేజీలో...

# అంబేద్కర్ స్ఫూర్తితో తెలంగాణ ఏర్పాటు

ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే.. కాంగ్రెస్ సభ్యుడి అభిషేక్ మను సింఘ్వీపై విచారణకు ఆదేశించడాన్ని తప్పుబట్టారు. మరోవైపు నోట్ల కట్టల ఇష్యూపై ప్రతిపక్ష కాంగ్రెస్?పై బీజేపీ విమర్శల ఎటాక్ చేసింది. బీజేపీ జాతీయ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి నడ్డా మాట్లాడుతూ.. సభలో నోట్ల కట్టలు బయటపడటం చాలా తీవ్రమైన అంశమని.. ఇది సభ గౌరవానికి భంగం కలిగిస్తుందని అభిప్రాయం

దొరకడం గురించి మొదటి సారి విన్నా. గురువారం నేను 12:57 గంటలకు సభకు చేరుకున్నా. మధ్యాహ్నం 1:00 గంటలకు సభ వాయిదా పడింది. ఆ తర్వాత మధ్యాహ్నం 1:30 గంటల వరకు క్యాంటీన్‌లో కూర్చుని తర్వాత పార్లమెంటు నుండి బయటకు వెళ్లా' అని పేర్కొన్నారు.

# రాష్ట్రంలో అద్భుతంగా కాంగ్రెస్ పాలన

**మొదటిపేజీ తరువాయి...** అది ఓర్వలేక బీఆర్ఎస్ ప్రభుత్వం ఇష్టం వచ్చినట్టుగా మాట్లాడుతున్నారని విమర్శించారు. ఉద్యోగులకు జీతాలు ఇచ్చే పరిస్థితి లేకుండా గత ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను చిన్నా భిన్నం చేసిందని మండి పడ్డారు. ప్రజలపై భారం వేయకుండా ఆర్థిక శాఖను ముందుకు కొనసాగిస్తున్నాం అన్నారు. ప్రపంచ వాతావరణం వల్ల గ్రీన్ ఎనర్జీ పై తెలంగాణ ప్రభుత్వం దృష్టి పెట్టిందని.. త్వరలోనే కొత్త విద్యుత్ పాలసీ తీసుకురాబోతునాం అని భట్టి విక్రమార్క అన్నారు. గత ప్రభుత్వం విద్యుత్ శాఖలో తీసుకున్న నిర్ణయాల వల్ల ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాం అని తీవ్రంగా మండిపడ్డారు. ఒక్క యాద్రాద్రి భద్రాద్రి పవర్ ప్లాంట్ల వద్ద గత ప్రభుత్వం నిర్ణయాల వల్ల ప్రతి ఏటా 170 కోట్లకు పైగా భారం పడిందన్నారు. కొంతమంది స్వార్థం వల్ల విద్యుత్ రంగంలో ఆర్థిక భారం పడుతుందని భట్టి అన్నారు. ఛత్తీస్ ఘడ్ ఒప్పందాల వల్ల 630 ఆర్థిక భారం ప్రభుత్వం పై పడుతుందన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను సరిచేసి యాదద్రిలో 800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అనుసంధానం చేయబోతున్నాం అని అన్నారు. గత ప్రభుత్వం తప్పుడు నిర్ణయాల వల్ల విద్యుత్ డిస్కంల పై దాదాపుగా 10వేల కోట్ల భారం పడుతుందని విమర్శలు గుప్పించారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా 24 గంటల కరెంటు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు. 50లక్షల కుటుంబాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. భవిష్యత్తులో అన్ని రకాల విద్యుత్ ఉత్పత్తి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో కరెంట్ కోతలు లేకుండా చర్యలు తీసుకున్నామని. అన్ని రంగాలతో కూడిన విజన్ డాక్యుమెంట్ ప్లానింగ్ డిపార్ట్మెంట్ తయారు చేస్తోందన్నారు. ఈ సందర్భంగా 1.28 కోట్ల దరఖాస్తులు ప్రజా పాలనలో వచ్చాయని ఆనందం వ్యక్తం చేశారు.

# కవిత చేతికి పార్టీ పగ్గాలు..

**మొదటిపేజీ తరువాయి...**

ఈలోగా కవిత తెరపైకి రావ డానికి కారణాలేంటి? అధినేత ఆలోచన ప్రకారమే అంతా జరుగుతు న్నట్లు పార్టీ వర్గాలు బలంగా చెబుతున్నాయి.అధికారం పోయిన తర్వాత కారులో భారీగా కుదుపులు మొదలయ్యాయి. ఓ వైపు నేతలు వలసలు.. మరోవైపు లీడర్ షిప్ కోసం ఎత్తుకు పైఎత్తులు తీవ్రమయ్యాయి. కాంగ్రెస్ సర్కార్‌ని ఎదుర్కోవాలంటే కేటీఆర్ బెటరని భావించారు పెద్దాయనకేటీఆర్ రంగంలోకి దిగేశారు.. ప్రతీ విషయాన్ని భూతద్దంతో చూపించే ప్రయత్నం చేశారు. ఈలోగా ఫోన్ ట్యాపింగ్ కేసులో కేటీఆర్ పేరు వచ్చినట్టు ప్రచారం సాగింది. అదే క్రమంలో ఫార్ములా ఈ రేస్ వ్యవహారంపై వర్కింగ్ ప్రెసిడెంట్ మెడకు చుట్టుకోవడం, ఆపై కేసు నమోదు కావడం జరిగిపోయింది.ప్రస్తుతం ఆ కేసుకు సంబంధించి దర్యాప్తు లోతుగా జరుగుతోంది. రేపో మాపో కేటీఆర్ అరెస్ట్ కావడం ఖాయమంటూ ప్రచారం సాగింది. ఒకవేళ కేటీఆర్ అరెస్టయితే పార్టీ పగ్గాలు ఎవరు చేపట్టాలనే దానిపై కేసీఆర్ మల్లగుల్లాలు పడ్డారట. హరీష్‌రావుకి పగ్గాలు అప్పగించేందుకు కేటీఆర్, కవిత మొగ్గు చూలేదని గుసగుసలు.పార్టీ పగ్గాలు కొద్దిరోజులపాటు కవితకు ఇస్తే బెటరని కేటీఆర్, కేసీఆర్ చర్చించుకున్నా రట. ఆ తర్వాత ఆమె పేరు తెరపైకి రావడం, ఆపై తెలంగాణ జాగృతి సభ్యులతో సమావేశం కావడం చకచకా జరిగిపోయాయి. ఐదురోజులపాటు ఉమ్మడి జిల్లాల నేతలతో సమీక్షా సమావేశం నిర్వహిస్తున్నారు కవిత. పార్టీలో జరుగుతున్న పరిణామాలను హరీష్‌రావు



వర్గీయులు గమనిస్తున్నారు. అయితే మంగళవారం చక్రధర్ గౌడ్ ఫిర్యాదుతో హరీష్‌రావుపై కేసు నమోదు చేయడం చకచకా జరిగిపోయింది. దీంతో కవితమ్మకు లైన్ క్లియర్ అయ్యింది.ఈ క్రమంలో కేసీఆర్ తన కూతురుకు కొన్ని సలహాలు, సూచనలు చేశారట. దాని ప్రకారమే అడుగులు వేస్తోందామె. రేవంత్ సర్కార్ ఏడాది సందర్భంగా బీఆర్ఎస్‌లో చాలానే మార్పులు చోటు చేసుకుంటున్నాయి. సరిగ్గా ఏడాదిపాటు పార్టీని నడిపించిన కేటీఆర్.. ఇప్పుడు దూరంగా ఉన్నారు.పార్టీ పగ్గాలు కవిత చేతికి వచ్చాయి. ఈమె కూడా ఏడాది పాటు కొనసాగుతారా? మధ్యలో మళ్లీ ఏమైనా మార్పులు జరుగుతాయా? అన్న ప్రశ్నలు గులాబీ శ్రేణుల్లో మొదలైపోయింది. పార్టీలో జరుగుతున్న అంతర్గత వ్యవహారాలపై గులాబీ నేతలు గమనిస్తున్నారు.

నిర్వహించారు. ఈ సంధర్భంగా పలు స్టాల్స్ లను ఏర్పాటు చేయగా సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఇతర మంత్రులు, అధికారులు వాటిని పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడుతూ.. మహనీయులు అంబేద్కర్ స్పూర్తితో తెలంగాణ ఏర్పడిందని, తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి స్థాయిలో స్వేచ్చను ఇచ్చిందన్నారు. ఇప్పటికే తాము ఆరు గ్యారెంటీలను ప్రవేశపెట్టామని, అదే రీతిలో ఏడో గ్యారంటీగా స్వేచ్చను అందించమని సీఎం అన్నారు. పోలీసులపై ఎటువంటి ఒత్తిడి లేకుండా కాంగ్రెస్ పాలన ఏడాది పూర్తి చేసుకుందని తెలిపారు. సైబర్ నేరాలను అరికట్టడంలో ప్రభుత్వం అన్ని విధాలా పోలీసులకు సహకరిస్తుందన్నారు. అలాగే గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల వినియోగాన్ని తెలంగాణ పోలీసులు పూర్తి స్థాయిలో అడ్డుకుంటున్నారని, మరింత స్పీడ్ పెంచాల్సిన ఆవశ్యకత పోలీసులపై ఉందన్నారు. ఎలాంటి పైరవీలు లేకుండా పోలీస్ శాఖలో బదిలీల, పదోన్నతుల ప్రక్రియ పూర్తి చేసినట్లు సీఎం పునరుద్ఘాటించారు. హైదరాబాద్ అంటేనే డ్రగ్స్ విక్రయాలు నిర్వహించేందుకు భయపడే రీతిలో పోలీసులు విధులు నిర్వర్తించాలని సీఎం సూచించారు. అలాగే విద్యార్థులకు మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ భూములు కబ్జా కాకుండా కూడా పోలీస్ శాఖ కూడా తన వంతు భాద్యత వహించాలని సీఎం సూచించారు. ట్రాఫిక్ విధుల్లోకి ట్రాన్స్ జెండర్స్ ను తీసుకొని ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి తమ ప్రభుత్వం చర్యలు తీసుకుందని, సమాజ నిర్లక్ష్యానికి గురైన వారి విధులను పోలీస్ శాఖ సద్వినియోగం చేసుకుంటుందని తెలిపారు. ఉగ్రవాదుల ముప్పు సమయంలో గ్రేహౌండ్స్ బలగాలు ప్రాణాలు అర్పిస్తే వారి కుటుంబానికి తెలంగాణ ప్రభుత్వం ఆర్థిక సహకారం అందిస్తూ తోడ్పడుతుందన్నారు. తెలంగాణ హెూం గార్డ్స్ కి జీతాలు పెంచినట్లు సీఎం శుభవార్త చెప్పారు. ఎవరైనా హెూం గార్డ్స్ విధుల్లో ప్రాణాలు అర్పిస్తే, వారి కుటుంబాలకు రూ. 5 లక్షలు అందిస్తామన్నారు. అంతేకాకుండా వారికి హెల్త్ కార్డ్ లు కూడా అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని, కొత్త సంవత్సరంలో నూతన ఆదేశాలు అమలవుతాయని సీఎం అన్నారు. పోలీస్ కుటుంబాల పిల్లల చదువుల కోసం యంగ్



ఇండియా పోలీస్ స్కూల్ కూడా ఏర్పాటు చేస్తున్నామని, అందుకు 50 ఎకరాలలో స్కూల్ నిర్మించడం జరుగుతుందని, హెూం గార్డ్ నుండి డీజీపీ స్థాయి అధికారి పిల్లలకు ఉచిత విద్యను కార్పొరేట్ స్థాయిలో అందిస్తామని సీఎం వరాల జల్లు కురిపించారు. రాష్ట్రంలో సుమారు 94 వేల మంది పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తున్నారని, వారి కృషి ఉత్తమ విధులతోనే రాష్ట్రం శాంతిభద్రతల పరిరక్షణలో ఎప్పుడూ ముందంజలో ఉందని సీఎం అన్నారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు రాష్ట్ర విపత్తు నిర్వహణ దళంను (ఎస్‌డీఆర్ఎఫ్) ప్రారంభించారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా హెూంశాఖ వేడుకలను నిర్వహించింది. ఈ క్రమంలో అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో దాదాపు రెండు వేల మంది సిబ్బందితో ఎస్‌డీఆర్ఎఫ్‌ను ఏర్పాటు చేశారు. రాష్ట్ర విపత్తు దళానికి చెందిన బోట్స్‌ను కూడా సీఎం ప్రారంభించారు. భారీ అగ్నిప్రమాదాలు, భూకంపం, వరదలు వంటి విపత్తులు సంభవించినప్పుడు ఈ దళం అత్యవసర సహాయక చర్యలు చేపట్టనుంది. అగ్నిమాపక కేంద్రాలు ఇక నుంచి ఎస్‌డీఆర్ఎఫ్ స్టేషన్లుగా రూపాంతరం చెందనున్నాయి. జులై, ఆగస్ట్ నెలల్లో భారీ వర్షాలు కురవడంతో హైదరాబాద్, ఖమ్మం సహా పలు ప్రాంతాలు నీట మునిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి... ఎన్‌డీఆర్ఎఫ్ తరహాలో సుశిక్షితులైన దళం అవసరమని భావించి ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ క్రమంలో ఎస్‌డీఆర్ఎఫ్ ను ఏర్పాటు చేయడంతో పాటు దీనిని ఆధునికీకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.35.03 కోట్లు మంజూరు చేసింది. ఈ నిధులతో ఆధునాతన పరికరాలు, కొత్త అగ్నిమాపక వాహనాలను కొనుగోలు చేసి సిబ్బందికి ఎస్‌డీఆర్ఎఫ్ ప్రాథమిక కోర్సులో శిక్షణ ఇప్పించారు.

## వివక్షకు వ్యతిరేకంగా జీవితాంతం పోరాడిన మహనీయుడు

**మొదటిపేజీ తరువాయి...**

వివక్షకు వ్యతిరేకంగా తన జీవితకాలం పోరాడిన అంబేద్కర్ అజరామర కీర్తిని ప్రపంచానికి చాటేందుకు తమ ప్రభుత్వం ఎంతో కృషి చేసిందన్నారు. అనేక విప్లవాత్మక కార్యక్రమాలను అమలు చేసిందని తెలిపారు. అంటరాని వర్గాలుగా తర తరాలుగా వివక్షకు గురవుతున్న దళిత సమాజాన్ని ఆర్థికంగా బలోపేతం చేసి వారి సామాజిక గౌరవం ఇనుమడింప చేసే దిశగా, అంబేద్కర్ స్పూర్తితోనే నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం దళితబంధు పథకం అమలు చేసిందన్నారు. దళిత జీవితాల్లో వెలుగులు నింపే దిశగా దళిత బంధు సత్ఫలితాలు సాధించిందని తెలిపారు. అదే స్పూర్తిని కొనసాగిస్తూ అన్ని రంగాల్లో వివక్ష లేని సమ సమాజ నిర్మాణానికి అవసరమైన కృషి చేయడం ద్వారానే, అంబేద్కర్ మహనీయునికి మనం ఘన నివాళి అర్పించగలమని కేసీఆర్ పేర్కొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల కోసం యాప్

**వరంగల్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 06:** తెలంగాణలో ఇందిరమ్మ ఇళ్ల కోసం చాలా మంది ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే దరఖాస్తులను కూడా స్వీకరించారు. గ్రామాల్లో ఇందిరమ్మ కమిటీలను కూడా ఏర్పాటు చేశారు. అయితే లబ్ధిదారులను గుర్తించేందుకు సర్కార్ లోతుగా కసరత్తు చేస్తోంది.ఇందిరమ్మ ఇళ్ల స్కీమ్ లో లబ్దిదారుల ఎంపిక నుంచి ఇండ్లు పూర్తయ్యేవరకు సాంకేతిక పరిజ్ఞానాన్ని వీలైనంత వరకు వాడుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా ఈ స్కీమ్ అమలు కోసం ప్రత్యేకంగా యాప్ ను రూపొందించింది.ప్రభుత్వం నిర్ణయించటంతో ఇందిరమ్మ ఇళ్ల పథకం యాప్ ను అధికారులు సిద్ధం చేశారు;నిజామాబాద్, కొత్తగూడెం, మెదక్, మహబూబ్ నగర్ జిల్లాల్లో రెండేసి చొప్పున ప్రాంతాల్లో పైలట్ ప్రాజెక్టుగా ఈ యాప్ ద్వారా దరఖాస్తుదారుల వివరాలు కూడా సేకరించారు. ఇది విజయవంతం కావటంతో పూర్తిస్థాయిలో యాప్ ను అందుబాటులోకి తీసుకురానున్నారు. ప్రస్తుతం తెలంగాణలో ఏడాది ప్రజాపాలన ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగానే రేపు ఇందిరమ్మ ఇళ్ల యాప్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. ఈ యాప్ అందుబాటులోకి రావటంతో ఇళ్ల మంజూరు, అర్హుల గుర్తింపు ప్రక్రియ వేగవంతం అవుతుందని అధికారులు చెబుతున్నారుతొలి విడతలో భాగంగా సొంత స్థలం ఉన్న పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయనున్నారు. ఈ విడతలో ప్రతి నియోజకవర్గానికి 3,500 చొప్పున రాష్ట్రవ్యాప్తంగాగరిష్ఠంగా 4.50 లక్షల ఇళ్లను ఇవ్వాలని సర్కార్ నిర్ణయించింది. ఇక ఇందిరమ్మ ఇళ్లకు అదనంగా గదులు నిర్మించుకునేందుకు లబ్ధిదారులు ఆసక్తి చూపితే అందుకు అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవలే అధికారులకు కూడా స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల మొబైల్ యాప్ లో ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడాలని,,,. ఏ దశలోనూ లబ్ధిదారుకు ఇబ్బంది కలగవద్దని కూడా దిశానిర్దేశం చేశారు.ఇక ఇందిరమ్మ ఇళ్లకు అదనంగా గదులు నిర్మించుకునేందుకు లబ్ధిదారులు ఆసక్తి చూపితే అందుకు అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవలే అధికారులకు కూడా స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల మొబైల్ యాప్ లో ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడాలని,,,. ఏ దశలోనూ లబ్ధిదారుకు ఇబ్బంది కలగవద్దని కూడా దిశానిర్దేశం చేశారు

# విద్యార్థుల్ని మేము ఎవరెస్ట్ ఎక్కిస్తుంటే, ప్రభుత్వం పాడె ఎక్కిస్తోంది

**మొదటిపేజీ తరువాయి...**

దీని వెనుక ఉన్న లక్ష్యాలను రాష్ట్ర ప్రభుత్వం తెలియజేయాలి. కేవలం కాంగ్రెస్ హై కమాండ్ ఉద్దేశాలతోనే అంబేద్కర్ విగ్రహానికి అవమానం చేస్తున్నారా?" అని కేటీఆర్ ప్రశ్నించారు. "ప్రకాష్ అంబేద్కర్ చేత ప్రారంభించిన మహా విగ్రహానికి ఎందుకు అవమానం చేస్తుంది? తాళాలు వేసి బంధించి కనీసం శుభ్రపరచకుండా ఎందుకు పెట్టింది. బీఆర్ఎస్ పైన అక్కసు ఉంటే దానిని అంబేద్కర్ విగ్రహం పైన ఎందుకు చూపిస్తున్నారు. అంబేద్కర్‌కు నివాళులు అర్పించకుండా అడ్డుకుంటుంది మమ్మల్ని కాదు అంబేద్కర్ వారసులను అంబేద్కర్ ఆలోచన విధానాన్ని. అంబేద్కర్‌కి నివాళులు అర్పించాలనే ఇంగిత సంస్కారం లేని కుసంస్కారి రేవంత్ రెడ్డి. ప్రపంచం అబ్బురపడిన మహా మేధావి అంబేద్కర్ గారిని స్మరించుకునేందుకు ప్రపంచవ్యాప్తంగా ఎక్కడికక్కడో విగ్రహాలు ఏర్పాటు చేసుకున్నారు. అదే స్ఫూర్తితో దేశానికి ఒక గొప్ప సందేశం ఇచ్చేలా ఏర్పాటు చేసుకున్న 125 ఫీట్ల అంబేద్కర్ విగ్రహం పైన ప్రభుత్వం కావాలని నిర్లక్ష్యం వహిస్తున్నది" అని కేటీఆర్ అన్నారు. అంబేద్కర్ ఆలోచన విధానానికి అంబేద్కర్ విగ్రహానికే కాదు దళితుల అభివృద్ధికి సైతం ఈ ప్రభుత్వం వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నది. దళిత బంధు పెంచి ఇస్తామంటూ ఎన్నికల్లో హామీ ఇచ్చి మోసం చేసింది. దళిత బంధు చెక్కులను రద్దుచేసి వారి జీవితాలను మారకుండా చేస్తున్నది. పేద దళిత గిరిజన బహుజన బిడ్డలను ఉన్నత చదువుల కోసం గత ప్రభుత్వం విదేశాలకు పంపిస్తే%ఔ% ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఓర్వలేక వారి ఓవర్సీస్ స్కాలర్షిప్పులను నిలిపివేశారు. తెలంగాణ బిడ్డలు విదేశాల్లో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. గురుకుల విద్యార్థులను మేము ఎవరెస్ట్ ఎక్కిస్తే, ఈ ప్రభుత్వం వారిని పాడె ఎక్కిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని వివక్షను చేతగానితనాన్ని దాచిపెట్టడం కోసమే భారత రాష్ట్ర సమితి చేపట్టిన గురుకుల బాటను అడ్డుకుంది" అని కేటీఆర్ తెలిపారు. "ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వంటి నాయకుల పైనా కేసులు పెట్టింది. కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ రాజ్యాంగ పరిరక్షకుని మాదిరిగా పోజులు కొడుతూ దేశంలో తిరుగుతున్నారు. ఉత్తరప్రదేశ్‌లో తమను అడ్డుకున్న పోలీసుల పైన ఉక్రోషం వ్యక్తం చేసిన రాహుల్ గాంధీ, అదే హెూదాలో ఉన్న ఎమ్మెల్యేలను శాసనసభ పక్ష నేతలను తెలంగాణ పోలీసులు అడ్డుకున్న విషయాన్ని గుర్తించాలి. తమ సొంత కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగ వ్యతిరేకంగా నియంతృత్వంగా వ్యవహరిస్తున్న తీరుని గుర్తించాలి. నిజంగానే రాహుల్ గాంధీకి రాజ్యాంగం పైన ప్రేమ ఉంటే తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వ్యవహరిస్తున్న తీరు పైన సద్బుద్ధి ప్రసాదించాలని సూచించాలి" అని కేటీఆర్ అన్నారు. "రానున్న అసెంబ్లీ సమావేశాలను కనీసం నెల రోజులపాటు నిర్వహించాలి. 11 నెలల కాలంలో ఈ రాష్ట్రం సబ్బండ వర్గాలకు చేసిన అన్యాయాలను ప్రశ్నిస్తాము. లగచర్ల అంశం నుంచి మొదలుకొని రాష్ట్రంలో కొనసాగుతున్న ఆత్మహత్యలు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీల అమలులో వైఫల్యం, వ్యవసాయ రంగ సంక్షేమం, ప్రతి అంశం పైనా, ప్రజా సమస్యల పైన రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తాము. మా పార్టీ అధ్యక్షులు తెలంగాణ ప్రధాత కేసిఆర్ గారి పైన కాకికూతలు కారుకూతలు మానకుంటే ముఖ్యమంత్రి కి ముఖ్యమంత్రి పదవికి కూడా గౌరవం ఇవ్వాల్సిన అవసరం లేదు. ఇదే ముఖ్యమంత్రి సోనియాగాంధీని అడ్డగోలుగా దూషించిన విషయాన్ని ప్రజలు ఎప్పటికీ మర్చిపోరు. రేవంత్ రెడ్డి నోటి తీరు మార్చుకుంటేనే ఆయన పదవికి గౌరవం దక్కుతుందనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. తమ ప్రవర్తనతో పదవులకు వ్యక్తులకు గౌరవం వస్తుంది. కానీ అడుక్కుంటే కాదని రేవంత్ రెడ్డి తెలుసుకోవాలి. రేవంత్ రెడ్డి ఏర్పాటు చేస్తున్నది తెలంగాణ తల్లి విగ్రహమా%ఔ% కాంగ్రెస్ తల్లి విగ్రహమా%ఔ% చెప్పాలి" అని కేటీఆర్ ప్రశ్నించారు. ప్రభుత్వాలు మారినప్పుడు విగ్రహాల రూపులు చరిత్రను మారుస్తామంటే ఎవరూ ఒప్పుకోరు. ఉద్యమకాలంలో సబ్బండ వర్గాలు, కవులు, కళాకారులు, మేధావులు అంతా కలిసి తెలంగాణ పరిస్థితిలకు అనుగుణంగా సంస్కృతికి అనుగుణంగా రూపం ఇచ్చిన తల్లి విగ్రహమే తెలంగాణ తల్లి. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం నిర్బంధాలను దాటుకొని ఒక దేవతను ఊరేగించిన మాదిరి తెలంగాణ తల్లి విగ్రహ స్థాపన చేశాం. రేవంత్ రెడ్డి తెలంగాణ తల్లి రూపు మారుస్తానని తెలంగాణ చరిత్రను మారుస్తానని నీచమైన మనస్తత్వంతో ఈ కుటిల ప్రయత్నం చేస్తున్నారు. గతంలో ఇందిరాగాంధీ భరతమాత విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే తర్వాతి ప్రభుత్వాలు మార్చాయా? తెలుగు తల్లిని, కన్నడ తల్లిని మార్చనప్పుడు తెలంగాణ తల్లిని మార్చే కుసంస్కారం భావదారిద్ర్యం రేవంత్ రెడ్డికి ఎందుకు? కచ్చితంగా మేము ప్రభుత్వంలోకి రాగానే రాహుల్ గాంధీ తండ్రి విగ్రహం ఏర్పాటు చేసిన చోట తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఘనంగా ఏర్పాటు చేస్తాం. అమరవీరుల స్తూపానికి అంబేద్కర్ సచివాలయానికి మధ్యన ఉండాల్సింది కచ్చితంగా తెలంగాణ తల్లి విగ్రహం. అందుకే రానున్న రోజుల్లో రాహుల్ గాంధీ తండ్రి విగ్రహం పంపాల్సిన చోటికి పంపిస్తాం. తెలంగాణ చరిత్రను మారుస్తామంటే ఊరుకునేది లేదని కేటీఆర్ మండిపడ్డారు.

వ్యాఖ్యానిస్తున్నాయి. బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడుల నేపథ్యంలో రెండు దేశాల్లోనూ ఆందోళనలు పెరుగుతున్నాయ్. ఇటీవల, బంగ్లాదేశ్‌లో ఇస్కాన్ టెంపుల్‌కు చెందిన గురువును పోలీసులు అరెస్ట్ చేయడంతో పరిస్థితుల మరింత దారుణంగా మారాయి. తర్వాత మరో హిందూ గురువును కూడా అరెస్ట్ చేసారు. దీనితో, బంగ్లాదేశ్‌లో, అసలు, తిలకం, కాషాయం వాడొద్దంటూ ఇస్కాన్ టెంపుల్, అక్కడి హిందువులకు సూచించే పరిస్థితి వచ్చింది. ఇటీవల, భారత ఏజెంట్ అంటూ ఒక జర్నలిస్ట్‌పై కూడా దాడి జరిగింది. బంగ్లాదేశ్‌కు వెళ్లే భారతీయ పర్యాటకులపై దాడులు జరుగుతున్నాయి. ఇటు, భారత్‌లో కూడా ఇలాంటి హైట్రేట్ కొనసాగుతోంది. త్రిపురలో బంగ్లాదేశానికి వ్యతిరేకంగా భారీ ర్యాలీ నిర్వహించారు. త్రిపురలో బంగ్లాదేశీయులకు భోజనం, వైద్య సేవలు నిరాకరించాలని నిరసనకారులు పిలునిచ్చారు. అగర్తలలోని బంగ్లాదేశ్ దౌత్య కార్యాలయాన్ని చుట్టుముట్టారు. ఇక, త్రిపురలో జరుగుతున్న బంగ్లా వ్యతిరేక కార్యక్రమాలు వెస్ట్ బెంగాల్‌లో కూడా మొదలైతే..? పరిస్థితి మరింత అధ్వాన్నంగా మారుతుందనడంలో సందేహం లేదు. బంగ్లాదేశ్‌లో మహ్మద్ యూనస్ నేతృత్వంలో ఏర్పడిన తాత్కాలిక ప్రభుత్వం దేశంలో హిందువులు, భారతీయుల భద్రత గురించి అన్ని రక్షణ చర్యలు తీసుకుంటున్నామని చెబుతున్నప్పటికీ, వారిపై దాడులు నిరంతరం పెరుగుతూనే ఉన్నాయి. గత నెలలో, రాజధాని ఢాకాలో భారత పర్యాటకుడు సయన్ ఘోష్‌ను స్థానిక ప్రజలు దారుణంగా కొట్టారు. దాడి అనంతరం తాను ఎఫ్ఐఆర్ నమోదు చేసేందుకు శ్యాంపూర్ పోలీస్ స్టేషన్‌కు చేరుకుంటే.. పోలీసులు చర్య తీసుకోకపోగా.. బంగ్లాదేశ్‌కు రావడానికి గల కారణాలేంటంటూ ప్రశ్నించడం ప్రారంభించారని భాదితుడు ఘోష్ ఆరోపించారు. ఆ తర్వాత అగర్తల నుంచి కోల్‌కతా వెళ్తున్న బస్సుపై కూడా దాడి ఘటన వెలుగు చూసింది. బంగ్లాదేశ్‌లోని బ్రాహ్మణ బారియా జిల్లాలో అగర్తల నుంచి కోల్‌కతా వెళ్తున్న బస్సుపై దాడి జరిగింది. ఇలాంటి ఘటనలు చూస్తుంటే, భారతీయులకు బంగ్లాదేశ్ ఏ మాత్రం సురక్షితం కాదనే సందేహాలు వస్తున్నాయి. నవంబర్ 30న ప్రముఖ హిందూ మహిళా జర్నలిస్టుపై బంగ్లాదేశ్‌లో దాడి జరిగింది. బంగ్లాదేశ్‌ను భారత్‌లో భాగం చేసేందుకు ప్రయత్నిస్తున్నారంటూ ఆరోపిస్తూ బంగ్లాదేశ్ సీనియర్ జర్నలిస్టు మున్నీ సాహాను అల్లరి గుంపు ఢాకాలో చుట్టుముట్టింది. సాహా ఒక భారతీయ ఏజెంట్ అనీ.. మాజీ ప్రధాని షేక్ హసీనాకు మద్దతుదారంటూ ఆమెను చుట్టుముట్టారు. ఆమెపై దుర్భాషలాడుతూ దాడికి చేసేందుకు ప్రయత్నించారు. చుట్టుపక్కల జనాలు మహిళా జర్నలిస్టుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తర్వాత, ఆమెను పోలీసులు తేజ్ గావ్ పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. దీంతో ఆమెను అరెస్టు చేసినట్లు వార్తలు వెలువడ్డాయి. అయితే, ఆమెను అరెస్టు చేయలేదని తర్వాతి రోజు బంగ్లాదేశ్ పోలీసులు వివరణ ఇచ్చారు. కాగా సాహాను వేధించిన వ్యక్తులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. వైరల్‌గా మారిన ఈ దాడి వీడియోలో.. 57 మంది ప్రాణాలు బలిగొన్న బంగ్లాదేశ్ రైఫిల్స్ తిరుగుబాటుకు సంబధించి ఆమె ప్రజలను తప్పుదారి పట్టించిదంటూ ఆరోపణలు వినిపిస్తున్నాయి. బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా, భారతదేశానికి రాజకీయ శరణార్థిగా వచ్చినప్పటి నుండీ ఆ దేశంలో భారత వ్యతిరేకత బహిర్గతమయ్యింది. ఆమెను భారత్, శరణార్థిగా కాకుండా, రాజకీయ శరణార్థిగానే ప్రకటించినా బంగ్లాదేశ్ నేతలు మాత్రం.. ఆమెను తమ దేశానికి అప్పగించాలని డిమాండ్ చేస్తూ వచ్చారు. అక్కడ కొన్ని వర్గాలను రెచ్చగొట్టి, భారత్‌కి వ్యతిరేకంగా నిరసనలు పురిగొల్పడాన్ని తరచూ ప్రయత్నిస్తూనే ఉన్నారు. ఇస్కాన్ గురువు చిన్మయ్ కృష్ణదాస్‌ను దేశ ద్రోహిగా ప్రకటించడం దగ్గర నుండీ ఈ వివాదాలు మరింత తీవ్రం అయ్యాయి. ఈ క్రమంలోనే? బంగ్లాదేశ్ విద్యార్థులు.. బంగ్లాదేశ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలోకి వెళ్తూ.. ఆ సంస్థ గేటు దగ్గర నేలపై పరచి ఉన్న భారత జాతీయ జెండాను తొక్కుకుంటూ వెళ్తున్న దృశ్యం నవంబర్ 27న ఎక్స్‌లో ట్వీట్ చేయగా? సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. మరోవైపు, భారతదేశానికి చెందిన టీవీ ఛానళ్లపై నిషేధం విధించాలని కోరుతూ అక్కడి హైకోర్టులో పిటిషన్ దాఖలయ్యింది. బంగ్లాదేశ్‌లోని సుప్రీంకోర్టు న్యాయవాది ఈ పిటిషన్ వేసినట్లు తెలుస్తోంది. భారత టీవీ ఛానళ్లు బంగ్లాదేశ్‌కు వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నాయని సదరు పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ దుష్ప్రచారం వల్ల రెండు దేశాల మధ్య సంబంధాలు దెబ్బతినే అవకాశం ఉందని కూడా ఆందోళన వ్యక్తం చేశారు. దీనివల్ల బంగ్లాదేశ్ సార్వభౌమత్వానికి ముప్పు వాటిల్లుతుందని వెల్లడించారు. ఈ పిటిషన్‌పై బంగ్లాదేశ్ హైకోర్టు వచ్చే వారం విచారణ జరపనున్నట్లు తెలుస్తోంది. ఈ పరిణామాల మధ్య భారత్‌లో కూడా బంగ్లాదేశ్‌కు వ్యతిరేకంగా ఆందోళనలు రేగాయి. బంగ్లాదేశ్‌లో హిందూ సన్యాసి చిన్మయ్ కృష్ణదాస్ అరెస్ట్, అక్కడి హిందువులపై జరుగుతున్న దాడులపై త్రిపురలో నిరసన ర్యాలీ చేపట్టారు. త్రిపుర రాజధాని అగర్తలాలోని బంగ్లాదేశ్ అసిస్టెంట్ హైకమిషన్ వద్ద డిసెంబర్ 1న ఈ నిరసన ప్రదర్శన నిర్వహించారు. బంగ్లాదేశ్‌లో హిందువులపై వరుస దాడులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సుమారు 50 మంది నిరసనకారులు బంగ్లాదేశ్ ఎంబసీ ప్రాంగణంలోకి దూసుకెళ్లినట్లు తెలుస్తోంది. బంగ్లాదేశ్‌లో మైనారిటీ హిందువులపై దాడులతో పాటు.. భారతీయ జెండాను అగౌరవ పరిచినందుకు బంగ్లాదేశ్ నుండి వచ్చే అతిథులకు సేవలు నిలిపివేయాలని నిర్ణయించుకున్నట్లు ఆల్ త్రిపుర హోటల్ ఽ రెస్టారెంట్ ఓనర్స్ అసోసియేషన్ తెలిపింది. అలాగే, బంగ్లాదేశ్‌కు చెందిన రోగులకు ఇకపై వైద్య సేవలు అందించబోమని అగర్తలాలోని ఐఎల్ఎస్ మల్టీ-స్పెషాలిటీ హాస్పిటల్ ప్రకటించింది. బంగ్లాదేశ్ పౌరులకు సేవలను నిలిపివేయాలని అభ్యర్థిస్తూ స్థానిక సంస్థలు చేసిన ర్యాలీ తర్వాత ఈ ప్రకటన వచ్చింది. కోల్‌కతాలోని మానిక్‌టాలా ప్రాంతంలోని ఏజె రే అనే మరో హాస్పిటల్ కూడా ఇలాంటి నిర్ణయమే తీసుకుంది. బంగ్లాదేశ్ రోగులకు చికిత్సను నిరవధికంగా నిలిపివేస్తున్నట్లు వెల్లడించింది. భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ త్రిపురలో బంగ్లాదేశ్ దౌత్య కార్యాలయాన్ని చుట్టుముట్టిన ఘటనను ఖండించింది. అగర్తలాలోని బంగ్లాదేశ్ అసిస్టెంట్ హైకమిషన్ ప్రాంగణంలో భద్రతను ఉల్లంఘించడం చాలా విచారకరమని తెలిపింది. దౌత్య, కాన్సులర్ ఆస్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ లక్ష్యంగా చేసుకోకూడదని పేర్కొంది. ఈ సంఘటన నేపథ్యంలో ఢిల్లీలోని బంగ్లాదేశ్ హైకమిషన్, దేశవ్యాప్తంగా ఉన్న ఇతర డిప్యూటీ, అసిస్టెంట్ హైకమిషన్ల వద్ద భద్రతను పెంచేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించింది. బంగ్లాదేశ్‌లో హిందువుల లక్ష్యంగా జరుగుతున్న దాడులపై భారత్ ఆందోళన వ్యక్తం చేసింది. అయితే, ఆ దేశంలో మైనారిటీలపై పెరుగుతున్న హింసాత్మక సంఘటనలను కేవలం మీడియా అతిశయోక్తిగా అని కొట్టి పారేయలేమని కూడా భారత విదేశాంగ శాఖ పేర్కొంది. ఇక, ఈ పరిణామాలన్నీ చూస్తుంటే.. భారత్-బంగ్లాదేశ్ మధ్య గ్యాప్ అతకలేనంతగా మారుతుందేమో అనే సందేహాలు వస్తున్నయ్.



( పెండ్యాల రామ్ కుమార్, మంథని ): అంతర్జాతీయ పౌర విమానయాన దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం 7 డిసెంబర్ 2013 నాటి నుండి ప్రపంచవ్యాప్తంగా సామాజిక, ఆర్థికాభివృద్ధి కొరకు పౌర విమానయానం యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేయాలనే లక్ష్యంతో జరుపుకుంటారు. వాయు రవాణా యొక్క భద్రత మరియు సమర్థతను ప్రోత్సహించడానికి మరియు వాయు రవాణాలో అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థ యొక్క పాత్రగురించి అవగాహన కల్పించడానికి అంతర్జాతీయ పౌర విమానయాన దినోత్సవం జరుపుకుంటారు. అంతర్జాతీయ పౌర విమానయాన అంతర్జాతీయ పౌర విమానయానం యొక్క ప్రాముఖ్యతగురించి ప్రపంచ అవగాహన ను ఉత్పత్తి చేయడం మరియు బలోపేతం చేయడం, అలాగే అంతర్జాతీయ వాయు రవాణా యొక్క భద్రత, సమర్థత మరియు క్రమతను పెంపొందించడం. 3.1996 లో ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ యొక్క ఐసిఏఓ చొరవ మరియు కెనడా ప్రభుత్వ సహకారంతో, డిసెంబర్ 7ను అంతర్జాతీయ పౌర విమానయాన దినోత్సవంగా ప్రకటించబడింది. అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థ ప్రపంచ వాతావరణ సంస్థ, ఇంటర్నేషనల్ టెలికమ్యూనికేషన్స్ యూనియన్, యూనివర్సల్ పోస్టల్ యూనియన్, వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ మరియు ఇంటర్నేషనల్ మారిటైమ్ ఆర్గనైజేషన్ తో సహా ఇతర యుఎన్ సభ్యులతో కలిసి పనిచేస్తుంది.

# ప్రతి ఎకరానికి సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు**
**సింగరేణి సహకారంతో రామగుండం అభివృద్ధి**
**రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్**



**గోదావరిఖని, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 06:** రామగుండం నియోజకవర్గం లోని ప్రతి ఎకరానికి సాగునీరు అందించడమే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు. గురువారం నాడు గాంధీ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రామగుండం,పాలకుర్తి, అంతర్గాం, మండలంలోని ప్రతి ఎకరానికి సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని. పెద్దపల్లి జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్దపెల్లి జిల్లాకు ఇంజనీరింగ్ కాలేజీ, లా కాలేజీ మంజూరు చేస్తారని బహిరంగ సభలో సీఎం చెప్పారని అన్నారు. గోదావరిఖని ప్రాంతానికి నర్సింగ్ కాలేజీని మంజూరు చేశారు , స్థానిక నిరుద్యోగుల 800 మెగావాట్ల విద్యుత్ కేంద్రం ఏర్పాటు చేస్తున్నామని, నిరుద్యోగుల కోసం స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ను కూడా ఏర్పాటు చేస్తామని. స్థానిక సింగరేణి సహాయ సహకారాలతో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి దిశగా మారుస్తున్నామని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఈ ప్రాంతాన్ని బొందల గడ్డగా మార్చిందని , కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాల అమలు చేస్తున్నామని ఈ విలేకరుల సమావేశంలో ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ మేయర్ బంగి అనిల్ కుమార్, కార్పొరేటర్ మహంకాళి స్వామి, కాంగ్రెస్ నాయకులు కాల్వ లింగస్వామి, దిటి బాలరాజు, కొలిపాక సుజాత,పాతిపెల్లి ఎల్లయ్య, తిప్పారం శ్రీనివాస్, పెద్దల్లి ప్రకాష్,బొమ్మక రాజేష్, సింహాచలం ఆడపు రవి, హనుమ సత్యనారాయణ,తదితరులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## రైతు కమీషన్ చైర్మన్ ను కలిసిన శశిభూషణ్ కాచే



**మంథని ప్రయదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 06:** తెలంగాణ రాష్ట్ర రైతు కమీషన్ చైర్మన్ ఏం.కోదండ రెడ్డిని టీపీసీసీ ఎలక్షన్ కమిషన్ కోఆర్డినేషన్ కమిటీ మెంబర్ శశి భూషణ్ కాచే శుక్రవారం హైదారాబాద్ లో బూర్గుల రామకృష్ణారావు భవన్ లో మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం రైతు కమిషన్ చైర్మన్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలు రైతాంగ విషయాలను చర్చించినట్లు శశిభూషణ్ కాచే తెలిపారు.

## నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా దౌలత్ పాషా నెహాల్..



**జమ్మికుంటయదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 06:** కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం జమ్మికుంట పట్టణంలోని 28వ, వార్డుకు చెందిన దౌలత్ పాషా నెహాల్, యువజన కాంగ్రెస్ ఎన్నికలలో హుజురాబాద్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా దౌలత్ పాషా నెహాల్, మాట్లాడుతూ నన్ను నమ్మి యువజన కాంగ్రెస్ ఎన్నికలలో ఓట్లు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ నామీద నమ్మకం ఉంచి నా గెలుపుకు కారణమైన ప్రతి ఒక్కరి పట్ల భక్తిశ్రద్ధలతో నీతి నిజాయితీతో పని చేస్తూ ప్రతి ఒక్క నిరుద్యోగి పట్ల నా వంతు కృషి చేస్తూ యువతను మంచి దారిలో నడిపిస్తూ వారికి అండగా ఉంటూ ప్రతి విషయంలోనూ నేనున్నానంటూ వారికి మంచి ఉపాధి కల్పనలు చూపిస్తూ ఈ నా పదవికి నన్ను నమ్మి నాకు ఈ అవకాశం ఇచ్చిన యువతకు ఒక ఆదర్శంగా నిలబడతానని, పేరుపేరునా నా గెలుపుకు కారణమైన ప్రతి నిరుద్యోగికి నా పాదాభివందనం తెలియజేస్తూ నా పదవీకాలం పూర్తయ్యేలోపు మంచి చేస్తు అందరికీ అందుబాటులో ఉంటూ సేవ చేసుకుంటానని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు..

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు..!



**కమాన్ పూర్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 06:** రాజ్యాంగా నిర్మాత డా, బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు శుక్రవారం మండలంలోని ప్రజలు ఘనంగా నిర్వహించారు. కమాన్ పూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి, జూలపల్లిలోని ఆదర్శనగర్ లో గల అంబేద్కర్ విగ్రహానికి, గుండారంలో జూనియర్ కళాశాలకు వెళ్లే రహదారిలో గల అంబేద్కర్ విగ్రహాలకు దళిత సంఘాల నాయకులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ స్వచ్చంద సంస్థల నాయకులు వేర్వేరుగా పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.

## అంబేద్కర్ కు నివాళులర్పించిన బిఆర్ఎస్ నాయకులు



**మంథని యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 06:** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతిని శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఏగోలపు శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో నాయకులు తగరం శంకర్ లాల్, కనవేణ శ్రీనివాస్ యాదవ్, కౌన్సిలర్లు ఆరెపల్లి కుమార్, కాయితి సమ్మయ్య లు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ యువత రాజ్యాంగ నిర్మాతను ఆదర్శంగా తీసుకొని సమాజానికి ఉపయోగ పడే విధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు



**మంథని యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 06:** మంథని పట్టణంలోని శ్రీ దత్తాత్రేయ స్వామి దేవాలయంలో శనివారం నవరాత్రి ఉత్సవములు ఘనంగా ప్రారంభం కానున్నాయి. తొమ్మిది రోజులపాటు జరిగే ఈ ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకుని ఆలయంలో జరిగే దైవ కార్యక్రమాల్లో పాల్గొంటారు. నవరాత్రుల్లో గణపతి పూజతో ప్రారంభమై పుణ్యాహవచనము, సహస్ర నామార్చన, మంగళ హారతి, మంత్రపుష్పము వంటి కార్యక్రమాలు తొమ్మిది రోజులపాటు నిర్వహించబడతాయి. షష్టి తిథి నుండి పౌర్ణమితి ( 7వ తేదీ నుండి 15వ తేదీ) వరకు నిర్వహించబడే ఈ నవరాత్రి ఉత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు చేశారు. దూర్వాస మహర్షి అంబరీసునికి ఇచ్చిన శాపములను విష్ణుమూర్తి గ్రహించి అనేక అవతారములు స్వీకరించారు. వాటిలో శ్రీ దత్తాత్రేయ అవతారం ఒకటి. ముఖ్యంగా ఈ అవతార ఉద్దేశము ప్రజలు సులభంగా మోక్షము పొందుటకు యోగాభ్యాసమును అభివృద్ధి పరచుట కొరకై అవతరించిన అవతారమే శ్రీ దత్తాత్రేయ అవతారం. మార్గశిర శుద్ధ పౌర్ణమి రోజున శ్రీ దత్తాత్రేయ స్వామి జన్మదినం. శ్రీ దత్తాత్రేయ అవతార ము శాశ్వతముగా నిలిచే అవతారము. ఆ క్రమంలో పిఠాపురంలో శ్రీపాద శ్రీ వల్లభునిగా, కరంజాలో శ్రీ నరసింహ సరస్వతిగా అవతరించి జనులకు సుఖ సంపదలను ప్రసాదిస్తున్నారు. రాత్రి 7 గంటల నుండి 10 గంటల వరకు 9 రోజులపాటు ప్రత్యేకంగా భజన కార్యక్రమం నిర్వహిస్తారు. పట్టణంలోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. తొమ్మిది రోజులపాటు ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించబడుతుంది. నవరాత్రి ఉత్సవములు అనంతరం అష్టమి తిథి రోజు శ్రీ అనగా దేవి వ్రత కార్యక్రమం నిర్వహిస్తామని ఆలయ పూజారి కొల్లారపు వెంకట రాజం తెలిపారు.

## జాతీయ పురస్కారాలకు ఎంపికైన దుర్గం ప్రమీల నగేష్ దంపతులు



**పెద్దపల్లి యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 06:** దళిత సాహిత్య అకాడమీ నూఢిల్లీ, క్రాంతి జ్యోతి సావిత్రిబాయి పూలే, భగవాన్ బుద్ధ జాతీయ పురస్కా రాలకు పెద్దపల్లి జిల్లా ఎన్టిపిసికి చెందిన సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమత ఫౌండేషన్ నిర్వాహకులు మార్షల్ దుర్గం ప్రమీల - నగేష్ దంపతులు ఎంపికయ్యారు. ఈ నెల 8న దేశ రాజధాని న్యూఢిల్లీలో భగవాన్ బుద్ధ, డాక్టర్ అంబేద్కర్, మహాత్మ జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం జరగనుం ది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దళిత సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ ఎస్ పి సుమనాక్షర్, డాక్టర్ జై సుమనాక్షర్ లు హాజరై దేశంలో వివిధ రంగాలలో సేవలందించిన వారికి అవార్డులు ప్రధానం చేయనున్నట్లు దళిత సాహిత్య అకాడమీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జితేందర్ మను తెలిపారు.

## అనుమానస్పద ప్రాంతాలలో పోలీసుల తనిఖీలు

**హుస్నాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 6:** యువత చెడుదారిలో వెళ్లకుండ తల్లితండ్రులు బాద్యత తీసుకోవాలని గంజాయి ఇతర మత్తుపదార్థాల బారిన పడకుండా పిల్లలను ఒక కంటితో కనిపెడుతూ ఉండాలని, గంజాయి ఇతర మత్తుపదార్థాల నివారణ గురించి శుక్రవారం నార్కటిక్స్ డాగ్స్ చే అనుమానస్పద ప్రాంతాలలో తనిఖీలు నిర్వహించడం జరిగిందని కోహెడ ఎస్ఐ అభిలాష్, తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోహెడ మండల కేంద్రంలో గ్రామ శివారు ప్రాంతం జూనియర్ కళాశాల పరిసర ప్రాంతాలు ,ఇతర అనుమానాస్పద ప్రదేశాలలో డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల గురించి నార్కోటిక్ డాగ్స్ తో తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలు ,మత్తు పదార్థాలు కలిపిన చాక్లెట్స్ ఎవరైనా కలిగి ఉన్నా లేక అక్రమంగా రవాణా చేసిన పాన్ షాపులలో కానీ ఇతర షాపులలో అమ్మిన చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గంజాయి ఇతర మత్తుపదార్థాలు ఎవరైనా విక్రయించిన వెంటనే డయల్ 100 లేదా హుస్నాబాద్ పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

**మణుగూరు యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 06:** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి, మహాజన సోషలిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ 68వ వర్ధంతిని నిర్వహించారు. శుక్రవారం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా దేశానికి వారందించిన సేవలను, అనితర సాధ్యమైన కృషిని కొనియాడారు. మహనీయులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనార్టీ అగ్రకుల పేదలు భారత రాజ్యాంగ నిర్మాత రచించిన రాజ్యాంగ ఫలాలు దక్కాలంటే రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గుర్తు చేశారు. అలాంటి మహానుభావులకు పూల మాలలు వేయాలంటే అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తంచేశారు. త్వరితగతిన సమస్యను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి బోయిళ్ళ వెంకటేశ్వర్లు మాదిగ, ఎంఎస్పి నాయకులు కొమ్ము హుస్సేన్ మాదిగ, కొంకటి రాజలింగం మాదిగ, అర్ర కనకయ్య మాదిగ, ఉసికల కొండయ్య మాదిగ, విద్యార్థులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను సందర్శించిన ఐటీడీఏ పీవో

**అశ్వారావుపేట, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 06:** ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ సందర్శించారు. నాబార్డ్ సహకరం తో వాసన్ పర్యవేక్షణలో జీవ ప్రాజెక్టు ఆధ్వర్యం చేస్తున్న ప్రకృతి వ్యవసాయం పంటలను శుక్ర వారం మండలంలోని మళ్ళాయి గూడెం., దిబ్బగూడెం, పండువారి గూడెం గ్రామాల్లోని ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలు సందర్శించి ,రైతుల అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. మలాయి గూడెం లో సారిన కాంతమ్మ ఇంటెన్సివ్ ఫార్మ్ ( కోళ్లు, గేదలు, పశుగ్రాసం, కురకాయలు, ఫాం పాండ్, బంతి, బొబ్బర, మినుములు ) సాగును పరిశీలించారు..మీరు ఈ ప్రకృతి వ్యవసాయం ఎందుకు చేయాలు అనుకున్నారు. ఫాం పాండ్ వల్ల లాభమా ? పంట భూమి నష్టపోతున్నారు కదా ,? పంటలు వేసుకోవచ్చు కదా అని కాంతమ్మ ను ప్రశ్నించారు. దీనికి ఆమె సమాధానం ఇస్తూ సూపర్నేపియర్ పశు గ్రాసం వల్ల వెన్న శాతం, పాలు 3 నుంచి 5 లీటర్లు అధికంగా వస్తున్నాయి, ఫార్మ్ పాండ్ లో బొచ్చ, శీలావతి చేపలు పెంచి మా గ్రామంలో అమ్ముకోవటం వల్ల 20 వేలుకు పైగా ఆదాయం వచ్చింది అని, కురకాయలు వల్ల 60 వేలు, నాటు కోళ్ళు అమ్మకాలు చేసి జీవనోపాధి పొందుతున్నమాని తన అనుభవాలు తెలిపారు...తేనె పెట్టెలు, జీవామృతం తయారీ, వెల్లో ప్లేట్స్, సోలార్ ట్రాప్, %శ్రీశీష ఎశీర్% తో తయారు చేసిన ఆపిల్ సిడర్ వెనగర్ ను పరిశీలించారు.. దిబ్బగూడెం లో మోడియం రాములమ్మ ఫార్మ్ పాండ్, చుట్టు వేసి 34 రకాల పండ్లు, కురకాయాలు పరిశీలించారు. కురకాయలు తన ఇంటి అవసరాలకు ఉపయోగించుకుని, మిగిలినవి అమ్మేవేస్తున్నట్లు తెలిపారు..చేపలు ద్వారా 20 వెలు ఆదాయం వచ్చిందని చెప్పారు...ప్రకృతి కురకాయలు, రసాయనిక కురకాయలు ధరలు తేడా ఉందా.. అంటే లేదని ఒకటే ధరకు అమ్ముతున్నట్లు చెప్పారు...ఈ పంటలు ద్వారా పెట్టుబడి తక్కువ, రసాయనాలు లతో ఎక్కువ పెట్టుబడి పెట్టవలసి వస్తున్నదని, దిగుబడి తగ్గిన ఇబ్బంది లేదని తెలిపారు. పండువారి గూడెం లో జీవ వనరుల కేంద్రని పరిశీలించారు. జీవామృతం ఎన్ని లీటర్లు తయారీ చేస్తారు. ఎంత ధర కు రైతుకు విక్ర ఇస్తున్నారు. ఏయే కషయలు తయారు చేస్తున్నారు అడిగి తెలుసుకున్నారు...ఈ సందర్భంగా జీవ కమిటీ వారు కరెంట్ కనెక్షన్, షెడ్ నిర్మానికి సహకారం అందించాలని కోరగా ఐటీడీఏ ద్వారా సహకారం అందిస్తామన్నారు..రమాదేవి మిల్లెట్ బిస్కెట్స్ తయారు చేస్తున్నామని గతంలో అశ్వారావుపేట, దమ్మపేట మండలంలో ఐటీడీఏ హాస్టల్స్ మిల్లెట్ బిస్కెట్స్ అందించామని, మరల అవకాశం కల్పించాలని %జూశీ% గారిని అడగా 3 మండలాలు హాస్టల్స్ కు సప్లై చేయగలరా అని రామదేవిని అడిగారు. సప్లై చేస్తామని సమాధానం ఇచ్చారు..ప్రకృతి రైతులకు తన ప్రోత్సహం ఉంటుందన్నారు...ఈ కార్యక్రమంలో ఐటీడీఏ %ఖజూశీ% అగ్రికల్చరల్ ఉదయ భాస్కర్, ఎంపిడిఓ ప్రవీణ్ కుమార్, %ూూ% లు శివరామ ప్రసాద్, హార్టికల్చరల్ ఆఫీసర్ వేణు మాధవ్, ఐటీడీఏ %ఎవవ% బాపనయ, %ఖువ% ప్రసాద్, %=×% కృష్ణ, %ఖువశీ% షకీరా భాను,సాయి, వాసన్ ప్రోగ్రాం ఆఫీసర్ సతీష్ కుమార్, వెంకటేశ్వరావు, శ్రీను, జీవ కమిటీ సభ్యులు దారా. ప్రసాద్, కొర్రి మల్లయ్య, జమ్మి జయరాజు, రాములమ్మ, రమాదేవి, రాము, దుర్గారావు, రైతులు పాల్గొన్నారు..




ప్రజావ్యతిరేకత పెల్లుబికినప్పుడు పాలకులు దాని మూలాలను వీక్షించి, సమస్యలను పరిష్కరించటంపై దృష్టి పెట్టటం ప్రజాస్వామికం. అందుకు భిన్నంగా అసహనం పెంచుకొని, నియంతృత్వ ధోరణులకు కోరలు తొడగటం అప్రజాస్వామికం. దాదాపు రెండేళ్లుగా గొంతెత్తుతున్న ప్రజా నిరసనలను, ప్రతిపక్షాల ఘోషను పట్టించుకోని దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యేల్ అహంకారపూరిత వైఖరి %ో% ఇప్పుడు అతడి పదవికే ఎసరు పెడుతోంది. మంగళవారం సాయంత్రం అతడు ఆకస్మికంగా తీసుకున్న సైనిక పాలన నిర్ణయంపై దేశ ప్రజలు దిగ్భ్రాంతికి గురై, లక్షలాదిగా వీధుల్లోకి వచ్చారు. తక్షణం ఆ నిరంకుశ ప్రకటనను ఉపసంహరించుకోవాలని గళమెత్తారు. సైనిక దళాల అవరోధాలను అధిగమించి, పార్లమెంటు సభ్యులు రాత్రంతా సభలో చర్చించి, ఆ నియంతృత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా ఓటేశారు. ప్రధాన ప్రతిపక్షం డెమొక్రటిక్ పార్టీ, ఇంకో నాలుగు చిన్న పక్షాలతో పాటు అధికారిక పార్టీకి చెందిన 18 మంది సభ్యులూ అధ్యక్షుడి ప్రకటనకు వ్యతిరేకించారు. దీంతో, కేవలం ఆరు గంటల వ్యవధిలోనే దక్షిణ కొరియా సైనిక పాలన కోరల నుంచి బయటపడింది.

1953 నుంచి అమెరికా చెప్పుచేతల్లో నడుస్తున్న దక్షిణ కొరియా ఆర్థిక వ్యవస్థ అంతకంతకూ శుష్కించుకుపోతోంది. పెరిగిన ధరవరలకు తగ్గట్టుగా వేతనాలు ఇవ్వలేని దుస్థితిలో అధ్యక్షుడు యూన్ పాలనలో ప్రజల జీవన ప్రమాణాలు మరింత క్షీణించాయి. 2022లో 0.8 శాతం ఓట్ల స్వల్ప తేడాతో అధ్యక్షుడిగా ఎన్నికైన యూన్ రెండేళ్లు తిరక్కముందే ప్రజామోదాన్ని కోల్పోయాడు. 2024 ఏప్రిల్‌లో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో అతడి పీపుల్స్ పవర్ పార్టీ 300 స్థానాలకు గానూ 114 స్థానాలను మాత్రమే పొందింది. ప్రధాన ప్రతిపక్షం డెమొక్రటిక్ పార్టీ 156 స్థానాలు సాధించింది. అప్పటినుంచి పార్లమెంటులో అధ్యక్షుడి వైఫల్యాలపై నిలదీయడం పెరిగింది. పార్లమెంటు బయటా ఉద్యోగ, కార్మిక ఉద్యమాలు ఊపందుకున్నాయి. వైద్య రంగంలో ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా జూనియర్ డాక్టర్లు గత ఫిబ్రవరిలో సమ్మె బాట పట్టారు. తక్షణం సమ్మె విరమించి విధుల్లో చేరకపోతే- 18 వేల పౌన్ల జరిమానా, మూడేళ్ల జైలుశిక్ష విధిస్తామంటూ ప్రభుత్వం హుకుం జారీ చేసింది. ప్రజాసమస్యలపై అధ్యక్షుడి స్పందనకు ఇదొక ఉదాహరణ మాత్రమే! అన్ని రంగాల ఆందోళనలూ, అభ్యర్థనల పట్ల ఇదే నిరంకుశ వైఖరి కొనసాగింది. నిత్యావసరాల ధరలు నాలుగైదు రెట్లు పెరిగినా ఎలాంటి ఉపశమన చర్యలూ చేపట్టలేదు. ఉల్లి ధరలు భారీగా పెరిగి, ఏప్రిల్ ఎన్నికల్లో ప్రతిపక్షాలకు ఒక ప్రచారాస్త్రంగా మారింది. అధిక ధరలు, నిరుద్యోగం వంటి సమస్యలతో ప్రజలు అల్లాడుతుంటే- యూన్ అమెరికాను సంతృప్తపరచటానికి 30 వేల కోట్ల డాలర్ల వ్యయంతో కూడిన అంతరిక్ష సైనికీకరణ ప్రాజెక్టును చేపట్టాడు. దీనిపై ప్రజల్లో, కార్మికుల్లో నిరసనలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో పార్లమెంటులో ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. సంక్షేమ రంగానికి భారీగా నిధుల సైనిక పాలన అస్త్రాన్ని ప్రయోగించిన అధ్యక్షుడు యూన్‌పై ప్రతిపక్షాలు అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టాయి. మరోవైపు యూన్ వెంటనే రాజీనామా చేయాలని, లేకుంటే దేశవ్యాప్త సమ్మె చేపడతామని కార్మిక సంఘాలు హెచ్చరించాయి. ప్రజాభీష్టాన్ని పట్టించుకోకుండా నియంతృత్వ పోకడలకు పోతే- ఎలాంటి గతి పడుతుందో యూన్ ఒక ఉదాహరణగా నిలవబోతున్నాడు!

## గుంజపడుగు జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థుల విజ్ఞాన యాత్ర విజయవంతం



**మంథని, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 06:** పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ప్రత్యేక చొరవ సహకారం తో జిల్లా విద్యాశాఖ పెద్దపల్లి ఆధ్వర్యంలో మంథని మండలం గుంజపడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 40 మంది విద్యార్థిని విద్యార్థులు హైదరాబాద్ లోని విమాన విడి భాగాలు తయారు చేసే రఘువంశీ కంపెనీ,రక్షణ రంగం లో ఉపయోగించే మిసైల్ విడి భాగాలు తయారు చేసే కంప్రోటెక్ కంపెనీ,ఇయర్ బడ్స్ తయారు చేసే ప్రఖ్యాత మివి కంపెనీ లను సందర్శించారు.అక్కడ తయారి విదానాన్ని ఇంజినీర్లు విద్యార్థులకు వివరించారు.రఘువంశీ సంస్థ ఎండీ ప్రీతీ విద్యార్థులతో కాసేపు ముచ్చటించి వారు కష్టపడిన విధానాన్ని వివరించి,జీవితం లో గోప్పగా ఎదగాలంటే ఏ విధంగా కష్టపడాలో వివరించి ప్రేరణ కల్పించారు.మివి సంస్థ అధినేత మిధుల విద్యార్థులతో మాట్లాడుతూ ఒక పెద్ద లక్ష్యం పెట్టుకొని నిరంతరం పనిచేస్తే సాధ్యంకానిదంటూ ఎముండదని వివరించారు ...విమానాలు ,మిసైల్స్ గురించి వినడమే కానీ ప్రత్యక్షంగా వాటి విడిభాగాలను తయారు చేసే సంస్థను సందర్శించడం అదృష్టంగా భావిస్తున్నాము అని విద్యార్థులు పేర్కొంటూ ఈ అవకాశాన్ని కల్పించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష కి,జిల్లా విద్యాధికారి మాధవికి ,రఘువంశీ సంస్థ అధినేత ప్రీతీ కి,మివి సంస్థ అధినేత మిధుల కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యురాలు,మండల విద్యాధికారి దాసరి లక్ష్మి,ఉపాధ్యాయులు కర్రు సురేష్,కల్వల స్వామి లు పాల్గొన్నారు.

## గుర్తింపు సంఘం నేతలకు అభినందనలు తెలియజేసిన డి గ్రేడ్ డంపర్ ఆపరేటర్లు

**-వన్ టైం సెటిల్మెంట్ కింద బ్యాక్ డేట్ కై విన్నపం**
**-సానుకూలంగా స్పందించిన గుర్తింపు నేతలు**

**మంథని, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 06:** రామగుండం రీజియన్ డి గ్రేడ్ డంపర్ ఆపరేటర్లు గుర్తింపు సంఘం ఏ ఐ టి యు సి నాయకులను కలిసి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ మేరకు శుక్రవారం గుర్తింపు సంఘం ఏఐటియుసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి రాజకుమార్,వైవీ రావ్, ముస్కే సమ్మయ్యలు ఆర్జి త్రీ ఏరియాకు వచ్చిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిశారు. ఖాళీలతో సంబంధం లేకుండా సీ గ్రేడ్ ప్రమోషన్లను ఇప్పించుటకు మొదటి స్ట్రక్చర్ సమావేశంలో యాజమాన్యంతో అంగీకారం కుదిరినందున ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా ఆపరేటర్లు పలు సమస్యలను గుర్తింపు సంఘం నేతల దృష్టికి తీసుకెళ్లారు. మొన్న జరిగిన నిర్ణయం ప్రకారం బ్యాక్ డేటుతో అనగా 2021 సెప్టెంబర్ మాసంతో కూడిన సీ గ్రేడ్ ప్రమోషన్ ఇస్తేనే మాకు న్యాయం జరిగినట్టు



అని నేతల దృష్టికి తీసుకెళ్లారు. యాజమాన్యం గ్రేడ్ కు గ్రేడుకు మధ్యలో కాలపరిమితిని పెంచే అంశం చర్చకు వచ్చిన సందర్భంగా మాకు మాత్రం వన్ టైం సెటిల్మెంట్ కింద బ్యాక్ డేట్ ద్వారా మాత్రమే సి గ్రేడ్ ఇప్పించాలని వారు కోరారు. దీంతో తప్పకుండా ఆపరేటర్లకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో ఇప్ప నేత, డి గ్రేడ్ సాధన సమితి ప్రతినిధి సాలిగామ మల్లేష్,బుడిగె క్రాంతి, అరిగేల సత్యనారాయణ, రాజిరెడ్డి,ఏల్పుల తిరుపతి, కిరణ్, సదానందం, అశోక్, రామకృష్ణ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# త్వరలోనే మాత శిశు సంరక్షణ సేవలు

**హుస్నాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 6:** రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలన విజయోత్సవాలు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలో గల గ్రామపంచాయతీ దుకాణముల సముదాయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన జయ జయహే ప్రజా పాలన సంస్కృతిక కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వాలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై తెలంగాణా సంగీత, నాటక అకాడమీ ఛైర్పర్సన్ ప్రొఫెసర్ అలేఖ్య పుంజాల 50 మంది విద్యార్థులచే ప్రదర్శించిన సంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ




శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ ఉమ్మడి నల్గొండ జిల్లా నుండి ప్రజలతో ఫోన్లో మాట్లాడుతూ నేను మంత్రిగా బాధ్యతలు చేపట్టి రేపటికి సంవత్సరం అవుతుందని, ముఖ్యమంత్రి, ఇతర మంత్రుల సహకారంతో హుస్నాబాద్ నియోజకవర్గంను నా శక్తి మేరకు అభివృద్ధి పరిచాను. రాష్ట్రవ్యాప్తంగా 116 కోట్ల మంది మహిళలు 4 వేల కోట్ల రూపాయల ఉచిత ప్రయాణాన్ని ఆర్టీసీ బస్సుల్లో చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా రోడ్ల అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి. నియోజకవర్గ ప్రజల అందరి సహకారంతో ఈ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరం కాలంలో సాధించిన విజయాలపై సాంస్కృతిక సారథి బృందాలు,రాష్ట్ర స్థాయి నుంచి వచ్చిన రెండు కళా బృందాలు వారి సంస్కృతిక ప్రదర్శన ద్వారా ప్రజలలో అవగాహన కల్పించడం సంతోషంగా ఉంది. గృహలక్ష్మి, మహాలక్ష్మి,తదితర ప్రభుత్వ ముఖ్య పథకాలపై విస్తృతంగా ప్రచారం జరుగుతుంది.అలాగే అర్హత ఉండి ప్రభుత్వ పథకాలు లబ్ధి పొందని వారు ఎంపీడీవో కార్యాలయాలలో ఏర్పాటుచేసిన ప్రజాపాలన సేవ కేంద్రాలలో మీ దరఖాస్తులను సరి చేసుకుంటే లబ్ధి పొందవచ్చు. హుస్నాబాద్ నియోజకవర్గంలోని కోహెడ మండలం తంగేళ్లపల్లిలో 20 ఎకరాల స్థలంలో సమీకృత గురుకుల పాఠశాల నిర్మాణం జరుగుతుంది. హుస్నాబాద్ పట్టణంలో ఏర్పాటు చేసిన సెట్విన్ కేంద్రంలో నిరుద్యోగ యువత శిక్షణ పొంది ఉపాధిని పొందాలి. రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ చొరవతో హుస్నాబాద్ పట్టణంలో ఎల్లమ్మ చెరువు బండ్ అభివృద్ధి, పట్టణంలో సిసి రోడ్లు, డ్రైనేజీలు, ముఖ్య కూడలీలు అభివృద్ధి జరుగుతుంది. హుస్నాబాద్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో వైద్య సౌకర్యాలు మెరుగైనాయి. 100 పడకల నుండి 250 పడకలకు ఆస్పత్రిని అభివృద్ధి చేయడం జరిగింది. మాత శిశు సంరక్షణ కేంద్రం ద్వారా సేవలను త్వరలోనే పొందవచ్చు అన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా సిసి రోడ్లు, డ్రైనేజీలు, గ్రామపంచాయతీ భవనాలు నిర్మాణాలు జరిగాయి. అమ్మ ఆదర్శ పాఠశాల పథకం ద్వారా జిల్లాలో 40 కోట్ల రూపాయలతో ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీరు, టాయిలెట్స్, ఎలక్ట్రిసిటీ,మైనర్, మేజర్ రిపేర్లు చేయడం జరిగింది. జిల్లాలో అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడం జరుగుతుంది ప్రజలు ఈ అవకాశాలను అందుపుచ్చుకోవాలి. బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశించిన సామాజిక న్యాయం సాధించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు పోతుంది అన్నారు. తెలంగాణ సంగీత నాటక అకాడమీ ఛైర్పర్సన్ అలేఖ్య పుంజాల మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలో సంవత్సరం కాలంగా జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రజలకు కళ్ళకు కట్టినట్టు వివరించేందుకు ఎన్ని కష్టాలు ఎదురైనా నవంబర్ 14వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా నా బృంద సభ్యులు పర్యటిస్తూ కళా ప్రదర్శన ద్వారా ప్రజలకు వివరిస్తున్నారని అన్నారు. కళా ప్రదర్శనలను చూసి వారిని ప్రోత్సహిస్తున్న ప్రజలకు నా ప్రత్యేక ధన్యవాదములు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, కోహెడ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బోయిని నిర్మల జయరాజ్ , హుస్నాబాద్ సహకార సంఘం అధ్యక్షులు బొలిశెట్టి శివయ్య, హుస్నాబాద్ ఆర్డీఓ రామ్మూర్తి, హుస్నాబాద్ ఏసిపి సతీష్, డిపిఆర్ఓ రవికుమార్, సివిల్ సప్లై జిల్లా మేనేజర్ ప్రవీణ్, కోహెడ తాసిల్దార్ సురేఖ, ఎంపీడీవో, ఎంపీవో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ గణిత ప్రతిభ పోటీలు..




**జమ్మికుంట యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 06:** గణితాన్ని నేర్చుకోవడం ద్వారా ప్రపంచ విజ్ఞానవంతులు కావచ్చునని, గణిత శాస్త్రాన్ని అధ్యాయనము చేయడం పిల్లలు అలవాటుగా చేసుకోవాలని, ప్రభుత్వ పాఠశాలలో నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులచే బోధన కొనసాగుతున్నదని ఉపాధ్యాయుల సూచనలు అనుసరించి విద్యార్థులు చక్కటి ఫలితాలు సాధించాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు) లో జరిగిన బహుమతుల ప్రధానోత్సవ కార్యక్ర మంలో పాల్గొన్న జమ్మికుంట మండల విద్యాధికారి హేమలత, విద్యార్థులకు పిలుపునిచ్చారు. గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గంగిశెట్టి జగదీశ్వర్, నిర్వహణలో చిటికెన వేణు, సమన్వయముతో జమ్మికుంట, ఇల్లందకుంట మండలాల ప్రభుత్వ పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకు గణిత ప్రతిభ పాటవ పోటీలను నిర్వహించగా, జమ్మికుంట మండలం నుండి జె.ఆశ్లేష, సిహెచ్. చందన, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు) ప్రథమ, ద్వితీయ బహుమతులు అందుకున్నారు. ఇల్లంతకుంట మండలం నుండి ఓ.గణేష్ ఇల్లంతకుంట.ఏ.హాసిని, సిరిసేడు ప్రథమ ద్వితీయ బహుమతులు అందుకున్నారు. ఉభయ మండలాల నుండి ఎస్.పవన్ కుమార్, వావిలాల. ఎండి ముష్కన్ (బాయ్స్) జమ్మికుంట ప్రథమ ద్వితీయ బహుమతులు అందుకొనగ పి.పద్మారామ కేజీబీవీ ఇల్లంతకుంట, సి.హెచ్ ఈశ్వర్, గర్ల్స్ జమ్మికుంట. కె చందన కోరపల్లి, బిహాసిని కోరపల్లి, జి. స్పందన కోరపల్లి, ఈ.ఆకాంక్ష, రాచపల్లి, బి. అమర్నాథ్, కొత్తపల్లి విద్యార్థిని విద్యార్థులు ప్రోత్సాహక బహుమతులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల( బాలురు) ప్రధానోపాధ్యాయులు ఎన్.సదానందం, మర్రి అవినాష్, రావికంటి రాజేంద్రప్రసాద్, శ్రీనివాస్ రెడ్డి, వివిధ పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు..



వాషింగ్టన్, : అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ 300లకుపైగా ఎలక్టోరల్ ఓట్లు సాధించి ఎన్నికయ్యారు. ఆయన పార్టీ రిపబ్లికన్ కూడా యూఎస్ కాంగ్రెస్‌లో ఘన విజయం సాధించింది. యూఎస్ కాంగ్రెస్ అంటే భారత పార్లమెంటు లాంటిది. ఇందులో హౌస్ ఆఫ్ రిప్రజెంటేటింస్, సెనెట్ ఉంటాయి. హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్ అంటే లోక్‌సభ లాంటింది. సెనెట్ అంటే రాజ్య సభ లాంటింది. లోక్‌సభ లాంటి హౌస్‌ఆఫ్ రిప్రజెంటేవీస్ 300లకుపైగా గెలుచింది రిపబ్లికన్ పార్టీ. ఈ నేపథ్యంలో ట్రంప్ బాధ్యతల స్వీకరణకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. అయితే ట్రంప్ తన ప్రభుత్వంలోని కీలక పదవులను భర్తీ చేస్తున్నారు. ఇందులో భారత్‌తో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా సంబంధం ఉన్న నలుగురికి కీలక బాధ్యతలు అప్పగించారు.

ఎఫ్‌బీఐ డైరెక్టర్‌గా?: గుజరాత్ మూలాలు ఉన్న కశ్యప్‌ను ట్రంప్ ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ డైరెక్టర్‌గా భారత సంతతి అమెరికన్ అయిన కశ్యప్‌ను ఎంపిక చేశారు. ఆయన అమెరికాలో క్యాష్ పటేల్‌గా గుర్తింపు పొందారు. కాష్ పలేట్ తల్లిదండ్రులు మొదట ఉగాండడాలో ఉండేవారు. అక్కడ ఈడీ అమీన్ పాలనలో ప్రబలిన అరాచకాలను భరించలేక 1970లో అమెరికాలోని లాంగ్ ఐలాండ్‌లో స్థిరపడ్డారు. కాష్ పటేల్ 1980లో న్యూయార్క్‌లోని గార్డెన్ సిటీలో జన్మించారు. 2005లో పేస్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ లా నుంచి జ్యూరిస్ డాక్టర్(టీచర్ ఆఫ్ లా) పొందారు. అనంతరం ఫ్లోరిడాలో ఎనిమిదేళ్లు పబ్లిక్ డిఫెండర్‌గా అంతర్జాతీయ మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, హత్య, మారణాయుధాలకు ఆయన బృందంలో చేరారు. 2016 ఎన్నికల్లో ట్రంప్ గెలుపునకు వీలుగా రష్యా జోక్యం చేసుకుందన్న ఆరోపణలపై జరిపిన దర్యాప్తును రిపబ్లికన్ల తరఫున వ్యతిరేకించడంలో కీలకంగా వ్యవహరించారు. ట్రంప్‌పై బైడెన్ సర్కార్ తీరును నిరసిస్తూ గవర్నమెంట్ గ్యాంగ్‌స్టర్స్ అనే పుస్తకాన్ని ట్రంప్ సింహంగా చిత్రీకరించి ద ప్లాట్ ఎగైనెస్ట్ ద కింగ్ అనే పుస్తకాన్ని రాశారు. ట్రంప్ గత ఎన్నికల్లో ఓడిపోయినా ఆయనతోనే ఉన్నారు.

డోజ్ కో చైర్మన్‌గా రామస్వామి..: భారతీయ సంతతికి చెందిన వ్యక్తి వివేక్ రామస్వామి. తమిళనాకుడు చెందిన ఈయన అమెరికన్ వ్యాపారవేత్త, రచయిత, మరియు రాజకీయ వ్యక్తి. అతడు 1985లో అమెరికాలో జన్మించాడు, కానీ ఆయన భారతీయ వంశానుబంధం కలిగి ఉంటారు. ఆయన తల్లిదండ్రులు భారతదేశం నుండి అమెరికా వచ్చినవారు. వివేక్ రామస్వామి రావుట్ సైన్సెస్ అనే జీవవైవిధ్య మరియు బయోఫార్మస్యూటికల్ సంస్థను స్థాపించారు, ఇది వైద్య పరిశోధన మరియు ఔషధాల అభివృద్ధిలో నిపుణమైన సంస్థ. అంతేకాక, ఆయన 2024లో జరిగిన అమెరికా అధ్యక్ష ఎన్నికల పరమార్థి కోసం తన పేరును ముందుకు పెట్టాడు. వేక్, ఇన్‌క్ అనే పుస్తకాలు రాశాడు. 2024 అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీలో అధ్యక్ష అభ్యర్థిగా పోటీ పడ్డారు. అయితే హిందువు అయిన వివేక్‌కు రిపబ్లికన్లు మద్దతు ఇవ్వలేదు. దీంతో ఆయన పోటీ నుంచి తప్పుకుని ట్రంప్‌కు మద్దతు ఇచ్చారు. దీంతో ఉపాధ్యక్షుడు అవుతారని భావించారు. కానీ ఆ పదవి రాకపోయినా కీలకమైన కొత్త పోస్టును సృష్టించి ఆ బాధ్యతను ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్‌తో కలిసి అప్పగించారు. డైరెక్టర్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియన్సీ(డోజ్) కో చైర్మన్‌గా నియమించారు. కొత్త ప్రభుత్వంలో డోజ్ చాలా కీలకం. ప్రభుత్వ వృథాను ఇది నియంత్రిస్తుంది.

ఆమె దృష్టితో గుర్తిస్తారు. తులసి గబ్బార్డ్ 2013 నుండి 2021 వరకు అమెరికా హౌస్ ఆఫ్ రెప్రజెంటేటివ్ (ప్రతినిధి సభ) సభ్యురాలిగా పనిచేశారు. తాజాగా మరోమారు ఎన్నికయ్యారు. ఆమె డెమోక్రటిక్ పార్టీకి చెందినవారు కాగా, తన రాజకీయ మార్గదర్శకతలో కొన్ని విశేషమైన ఆలోచనలు మరియు మార్గాలను ప్రదర్శించారు. ముఖ్యంగా, ఆమె విదేశాంగ విధానాలు మరియు సామాజిక సమస్యలపై తన స్పష్టమైన అభిప్రాయాలను వ్యక్తం చేశారు. అయితే ఎన్నిల ముందు డెమొక్రటిక్ పార్టీని వీడి ట్రంప్‌కు మద్దతు తెలిపారు. దీంతో ట్రంప్ ఇప్పుడు డైరెక్టర్ ఆఫ్ నేషనల్ ఇంటలిజెన్స్‌గా నియమించారు.

ఉపాధ్యక్షుడు..: అమెరికా ఉపాధ్యక్షుడిగా జేడీ వాన్స్ బాధ్యతలు చేపట్టబోతున్నారు. ఈయన కూడా భారతీయుడు కాదు. కానీ, భారత సంతతికి చెందిన చిలుకూరి ఉష భర్త, ఆమె ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారు. వివేక్ రామస్వామి, చిలుకూరి ఉశ, జేడీ వాన్స్ అక్కడ ఒకే యూనివర్సిటీలో లా చేశారు. ఈ మసయంలోనే వీరు పరిచయం. ఉష, జేడీ వాన్స్ ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. వాన్స్ దిగువ మధ్య తరగతికి చెందిన వ్యక్తి. ఇతను రచయిత. జేడీ వాన్స్ పూర్తి పేరు జేమ్స్ డ్యాన్ వాన్స్ 1984లో అమెరికాలో జన్మించాడు. హిల్‌బిల్లీ ఈగల్లీ అనే పుస్తకంతో ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందాడు. ఈ పుస్తకం, వాణిజ్యంగా విజయవంతంగా ఉన్నప్పటికీ, వాడు తన వృద్ధి చెందిన ఆప్లిచినా ప్రాంతంలోని తన అనుభవాలను మరియు సామాజిక. ఆర్థిక పరిస్థితులను వివరించాడు. ఈ పుస్తకం ఆధారంగా 2020లో ఒక సినిమా కూడా రూపొందించబడింది. వాన్స్ 2022లో ఒహియో రాష్ట్రం నుండి సెనెటరాగా పోటీ చేసి గెలిచారు. అతను రిపబ్లికన్ పార్టీ సభ్యుడిగా పనిచేస్తున్నాడు. అనూహ్యంగా రిపబ్లికన్ పార్టీ ఉపాధ్యక్షుడిగా ఎంపికయ్యాడు.



హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 06: కేసీఆర్ కుటుంబం పదేళ్ల పాటు తెలంగాణను దోచుకుందని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపించారు. గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో 50 వేల ఉద్యోగాలు మాత్రమే ఇచ్చిందని విమర్శించారు. కానీ తాము అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 50 వేల ఉద్యోగాలు ఇచ్చామన్నారు. ఇప్పుడు అన్ని రంగాల్లోనూ కాంగ్రెస్ మార్క్ పాలన కనిపిస్తోందన్నారు. ప్రజాపాలన పండుగలో ప్రజలంతా భాగస్వాములు కావాలన్నారు. పదేళ్లలో బీఆర్ఎస్ చేసిన దోపిడీ అంతా ఇంతా కాదన్నారు. మళ్లీ అధికారంలోకి వస్తామని కేటీఆర్ పగటి కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. లక్షల కోట్ల రూపాయలు కొల్లగొట్టిన మీకు ప్రజలు మళ్లీ అధికారం ఇస్తారా? అని నిలదీశారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక రాజీవ్ గాంధీ విగ్రహాన్ని తొలగిస్తామని కేటీఆర్ చెబుతున్నారని, కానీ రాజీవ్ గాంధీ, ఆయన కుటుంబం చేసిన త్యాగం తెలుసా? అని ప్రశ్నించారు. వారి కుటుంబం దేశం కోసం ప్రాణాలర్పించిందన్నారు. తెలంగాణ కోసం కేటీఆర్ చేసిన త్యాగం ఏమిటో చెప్పాలని నిలదీశారు. భూములు, నిధులు, నియామకాల పేరుతో కేసీఆర్ కుటుంబం అడ్డంగా దోచుకుందని ధ్వజమెత్తారు.

# డేంజర్ లో ముల్లాపెరియార్ డామ్




తిరువనంతపురం, : సాగునీటి ప్రాజెక్టులు, జలాశయాలు ఉంటే.. అక్కడ గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి చెందుతాయి. పంటలు బాగా పండుతాయి. సాగు, తాగునీటికి కొరత ఉండదు. కానీ, మన దేశంలోని ఓ డ్యామ్ ఇప్పుడు లక్షల మందిని భయపెడుతోంది. ఎప్పుడు కూలుతుందో అని ప్రజలు భయం భయంగా జీవనం సాగిస్తున్నారు. ఇరు రాష్ట్రాల మధ్య నెలకొన్న వివాదం కారణంగా ప్రమాదం జరుగకుండా నివారించే చర్యలపై నిర్లక్ష్యం చేస్తున్నారు. ఆ ప్రాజెక్టే.. కేరళలో ఉన్న 130 ఏళ్ల చరిత్ర ఉన్న ముల్ల పెరియార్ డ్యాం. పురాతన డ్యాం ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితి. భారీ వర్షాలు కురిసినప్పుడు సమీప గ్రామాలు, పట్టణాల ప్రజలు భయంతో వణికిపోతున్నారు. ప్రస్తుతం తమిళనాడులో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మరోసారి ముల్ల పెరియార్ డ్యామ్‌పై చర్చ జరుగుతోంది. ఈ డ్యామ్ బద్ధలైతే ఐదు జిల్లాల్లో ఊహకందని నష్టం జరుగుతుందని అంచనా వేస్తున్నారు. 4.5 లక్షల మంది ప్రజలతోపాటు, వారి ఆస్తులను మింగేస్తుంది. అని ఆనకట్ట భద్రతను పరిశీలిస్తున్న నిపుణులే హెచ్చరిస్తున్నారు.తమిళనాడులో ఉన్న పెరియార్ నదిపై 1880లో అప్పటి బ్రిటిస్ ప్రభుత్వం మద్రాసు ప్రెసిడెన్సీలో అధికారంలో ఉన్న ట్రావెన్ కోసం సంస్థానానికి అధిక వ్యవయంతో నిర్మించిన ముల్ల పెరియార్ డ్యామ్ 1895 లో పని ప్రారంభించింది. నిర్మాణంలో ఉపయోగించిన మోర్టార్ ఈ రికీ డ్యామ్‌లో 8,100 ఎకరాల్లో సుర్కీ, సున్నపురాయి మిశ్రమంగా ఉంది. డ్యామ్‌పై వివాదం మిలియన్ల మంది ప్రజల జీవితాలను ప్రమాదంలో పడేసే చెత్త రాజకీయంగా దిగజారింది. ఆనకట్ట పెరియార్ నదిపై నిర్మించబడింది, ఇది అంతర్ రాష్ట్ర నది కాదు. కొత్త డ్యామ్ నిర్మాణం కోసం ముందుకు వెళ్లేందుకు కేరళ ప్రభుత్వానికి తమిళనాడు నుంచి ఎలాంటి గ్రీన్ సిగ్నల్ అవసరం లేదు. ఇక డ్యామ భద్రతపై అధ్యనం చేసిన ప్రముఖ హైడ్రాలజిస్ట్, ఢిల్లీలోని ఐఐటీ సివిల్ ఇంజినీరింగ్ విభాగాధిపత ప్రొఫెసర్ ఎకే.గోసైన్ భారీ వర్షాలుకురిస్తే డ్యాం కూలిపోవడం ఖాయమని తెలిపారు.ఇదిలా ఉంటే ముల్ల పెరియార్ డ్యామ్ తహిళనాడులో ఐదు జిల్లాలకు తాగునీటి సరఫరా, సాగునీటి సరఫరా చేస్తుంది. విద్యుత్ ఉత్పత్తి అవసాల కోసం పూర్తిగా ముల్ల పెరియార్ డ్యామ్‌పై ఆధారపడి జీవిస్తోంది. రామనాథపురం, తేని, దిండిగల్, శివగంగ, మధురై జిల్లాలు ఈ డ్యామ్ నుంచి పూర్తిగా నీటిపై ఆధారపడి ఉన్నాయి. మొత్తం పరీవాహక ప్రాంత, డ్యామ్ మొత్తం కేరళకు చెందిన భూమిలో నిర్మించింది. బ్రిటిష్ ఇంజినీర్ అయిన జాన్ పెన్నిక్యూక్ తన ఇంటి నిధులతో డ్యామ్ నిర్మిచాడని తహిళనాడుకు చెందిన ప్రభుత్వం వాదించినా కొత్త డ్యామ్ నిర్మించాలని డిమాండ్ చేస్తూ ఆందోళనలో ఉన్నారు.

# ఘనంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



**రామగుండం యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 06:** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68 వ వర్ధంతి వేడుకలను పురస్కరించుకొని రామగుండం ఏరియా.1 యస్.సి మరియు యస్.టి ఉద్యోగుల వేల్ఫేర్ అసోషియోషన్ ఆధ్వర్యంలో డా. బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగినది. ఇట్టి వేడుకలకు ఆర్.జి.1 డిజియం పర్సనల్ డి. కిరణ్ బాబు ముఖ్య అతిగా హాజరయి కొత్త కురగాయాల్ మార్కెట్ వద్ద ఉన్న డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించడము జరిగినది. అనంతరం డా. బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి డిజియం ఫారెస్ట్ బానొత్ కర్ణ యస్.సి, యస్.టి సంఘం సభ్యులు, పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగినది. ఈ సందర్భముగా ముఖ్య అథితి డి. కిరణ్ బాబు మాట్లడుతూ డా.బి.ఆర్ అంబేద్కర్ తన జీవిత ఆశయ సాధనలో చిన్నప్పటి నుండి ఎంతో వివక్షకు గురయి అంగ్లేయుల పాలనలో ఉన్నత విద్యను అభ్యసించి మన బావి తరాల భవిష్యత్తు కొరకు తిరుగులేని భారత రాజ్యంగాన్ని రచించి ప్రపంచ దేశాలకే ఆదర్శప్రాయంగా నిలిచారని తెలిపారు. భారత దేశంలోని వివిధ మతాలు, వర్గాలు, కుల వ్యవస్థలు చిన్న పెద్ద అనే తార తమ్యం లేకుండా దేశ ప్రజలందరు సమఖ్యంగా, ఐఖ్యతతో ఉండి దేశానికి, రాష్ట్రానికి మరియు సింగరేణి సంస్థకు అదర్శంగా ఉండాలన్నారు. ఎన్నో సంవత్సరములుగా అణగారిన వర్గాలకు అశజ్యోతీగా రాజ్యంగాన్ని వ్రాసి దానిని అమలు చేసిన గొప్ప మహనీయుడని ప్రపంచ దేశాలు వారిని స్ఫూర్తిగా తీసుకొనుచున్నవని తెలిపారు. ఇట్టి కార్యక్రమములో యస్.సి అండ్ యస్.టి సంఘాల నాయకులు జనగామ నర్సయ్య, గంగారపు లింగ మూర్తి, ఈర్ల రేజేష్, యాట ఓదెలు, గడ్డం శంకర్, రమేష్, రాజేందర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# పుట్ట మధు వ్యాఖ్యలను ముక్తకంఠంతో ఖండించిన కాంగ్రెస్ నాయకులు

## -ఇకనైనా పద్ధతి మార్చుకోవాలని హితవు




మంథని యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 06: పెద్దపల్లి లో జరిగినటువంటి యువ వికాస సభను ఉద్దేశించి మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు చేసినటువంటి వ్యాఖ్యలను మంథని కాంగ్రెస్ పార్టీ నాయకులు ముక్తకంఠంతో ఖండించారు. శుక్రవారం మంథని పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పుట్టమధు చేసినటువంటి వ్యాఖ్యలను ఖండిస్తూ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆయిలి ప్రసాద్ ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయిలి ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు నూకల బానయ్య,జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింగరావు, మాజీ ఎంపీపీ కొండా శంకర్, ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షుడు మంథని సత్యం,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల కిరణ్ లు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల, శాసనసభ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మరియు మంత్రుల బృందం వివిధ నియోజకవర్గాల ఎమ్మెల్యేలు వస్తున్న తరుణంలో ట్రాఫిక్ ఎటువంటి అంతరాయం జరగకుండా ట్రాఫిక్ మళ్లించడం పోలీసుల బాధ్యత అని అన్నారు. సభకు వచ్చినటువంటి ఆడపడుచులకు గాని, నాయకులకు, కార్యకర్తలకు అభిమానులకు నీళ్లు మజ్జిగ ప్యాకెట్లు పులిహోర ప్యాకెట్లు అందించడం మా యొక్క బాధ్యత అని వారికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవడమే ముఖ్యమని అన్నారు. పెద్దపెల్లి జిల్లాకు వచ్చిన తరుణంలో సీఎం రేవంత్ రెడ్డి జిల్లాకు భారీగా నిధులను కేటాయించారని అన్నారు. మీరు గతంలో కేసీఆర్ సభను మంథనిలో నిర్వహించినప్పుడు ట్రాఫిక్ మళ్లించలేదా అని వారు ప్రశ్నించారు. సీఎం రాకతో విద్యాసంస్థలు పిల్లలకి ఇబ్బంది కలగకుండా ముందు జాగ్రత్తగా స్కూళ్లకు సెలవు ప్రకటించారన్నారు. గతంలో మీరు మీటింగ్ లు పెట్టినప్పుడు జీవో ఇచ్చి మరి స్కూలు బంద్ చేపించిన ఘనత మీది కాదా అని ఏద్దేవా చేశారు. రాష్ట్రంలో అభివృద్ధి,మంథని లో మంత్రి శ్రీధర్ బాబు అనేక అభివృద్ధి పనులు చేసుకుంటూ ముందుకు వెళ్తున్నారని ఆ సేవలు ప్రజలు గమనిస్తున్నారని ప్రజలు వారిని మెచ్చుకుంటుంటే మీరు మా పార్టీ పై బురద జల్లడం తగదని అన్నారు. ఇకనైనా నీ బుద్ధి మార్చుకోవాలని హితవు పలికారు మంత్రి శ్రీధర్ బాబు పై శ్రీను బాబు పై ఇక పై ఏదైనా వ్యాఖ్యలు చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల, మున్సిపల్,యూత్ కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## మలక్‌పేట మెట్రో స్టేషన్ వద్ద భారీ అగ్నిప్రమాదం..

హైదరాబాద్ యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 06: మలక్‌పేట మెట్రో స్టేషన్ వద్ద భారీ అగ్నిప్రమాదం సంభవించింది. మెట్రో స్టేషన్ కింద పార్కింగ్ చేసిన బైకుల్లో మంటలు చెలరేగాయి. క్షణాల్లోనే ఐదు బైక్‌లు పూర్తిగా దగ్ధమయ్యాయి. దీంతో భయంతో స్థానికులు పరుగులు పెట్టారు. ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి. దీంతో మలక్‌పేట మెట్రో స్టేషన్ వద్ద భారీగా ట్రాఫిక్ జాం ఏర్పడింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకున్నాయి. మంటలను ఆర్పేసి, ట్రాఫిక్ జామ్‌ను క్లియర్ చేశారు. దట్టమైన పొగలు కమ్ముకోవడంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. అగ్నిప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# సంబరాలు ఓ వైపు... ఆందోళనలు మరో వైపు

కరీంనగర్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 06: తెలంగాణలో పొలిటికల్ ఫైట్ ఇంట్రెస్టింగ్‌గా మారింది. ఓ వైపు ప్రజా విజయోత్సవాలతో సంబురాల జోష్‌లో కాంగ్రెస్ ఉంటే..ప్రజా సమస్యల మీద పోరు కొనసాగుతూనే ఉంటుందంటోంది బీఆర్ఎస్. సీఎం రేవంత్‌రెడ్డి ఓవైపు అరెస్టులు అంటూ రెచ్చగొడుతూనే ఇంకోవైపు ప్రవచనాలు చెప్తున్నారంటూ ఫైర్ అవుతోంది గులాబీదళం. ఉప్పు, నిప్పు అన్నట్లుగా కొనసాగుతున్న కాంగ్రెస్, బీఆర్ఎస్ రాజకీయం..సీఎం రేవంత్ రెడ్డి కామెంట్స్‌తో మరింత రంజుగా మారుతోంది. ప్రజా విజయోత్సవాల్లో పాల్గొనాలంటూ కేసీఆర్‌తో పాటు బీఆర్ఎస్ నేతలకు ఆహ్వానిస్తున్నారు సీఎం రేవంత్. సెక్రటేరియట్‌లో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు రావాలని కూడా ఇన్వైట్ చేస్తామంటున్నారు. ఇక్కడే రేవంత్ రూట్ మార్చినట్లు కనిపిస్తోంది. బీఆర్ఎస్‌ను బ్లేమ్ చేసే ప్రయత్నం స్టార్ట్ చేసినట్లు టాక్ వినిపిస్తోంది. ప్రతిపక్ష నాయకుడుగా కేసీఆర్ అసెంబ్లీకి రారు.. ప్రజలు ఎలా అర్థం చేసుకోవాలని ప్రశ్నిస్తున్నారు రేవంత్. సలహాలు, సూచనలు ఇస్తే స్వీకరిస్తామంటున్నారు. పెద్దరికాన్ని నిలబెట్టుకోండి.. ప్రతిదీ అడ్డుకోవడం సరికాదంటూ రిక్వెస్ట్ చేస్తున్నారు.ఏకంగా తమిళనాడు మాదిరి.. మంచి సంప్రదాయాన్ని నెలకొల్పుదామంటూ పిలుపునిస్తున్నారు సీఎం రేవంత్. ఇదే సమయంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిని అరెస్ట్ చేయడం..ఆయనను కలిసేందుకు వెళ్లిన హరీశ్‌రావును కూడా అదుపులోకి తీసుకోవడం కొత్త చర్చకు దారి తీస్తోంది. సీఎం తీరు మీద బీఆర్ఎస్ ఫైర్ అవుతోంది. గురుకుల హాస్టళ్లలో పిల్లలకు సరిగ్గా తిండి పెట్టకుండా..రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయకుండా..ఏం నిర్ణయం తీసుకున్నా ప్రజల కోణంలో ఆలోచించుకుండా బ్లేమ్ గేమ్ పాలిటిక్స్ ఏంటో అర్థం కావడం లేదంటోంది అపోజిషన్. సీఎం తప్పులన్ని తనదిక్కు పెట్టుకుని తమను కార్నర్ చేస్తున్నారంటూ ఫైర్ అవుతోంది. ఎన్ని కేసులు పెట్టినా..అక్రమ అరెస్ట్‌లు చేసినా తమ పోరాటం కంటిన్యూ అవుతూనే ఉంటుందంటోంది బీఆర్ఎస్.మాట్లాడితే కేసీఆర్ సభకు రావాలంటున్న రేవంత్..నిన్న మొన్నటి వరకు పబ్లిక్ మీటింగ్‌లలో మాట్లాడిన తీరును గుర్తుకు తెచ్చుకోవాలంటోంది బీఆర్ఎస్. బాధ్యతాయుతమైన సీఎం స్థాయిలో ఉండి అడ్డగోలుగా మాట్లాడటమే కాకుండా ఇప్పుడు ఏం తెల్వనట్లుగా అపోజిషన్ రోల్ పోషించాలి..సూచనలు ఇవ్వాలని నీతులు చెప్తున్నారని మండిపడుతోంది గులాబీ దళం. రేవంత్ ఇప్పటికీ ప్రతిపక్ష నాయకుడిగానే మాట్లాడుతున్నారని..అసలు సీఎం హోదాకు తగ్గట్లుగానే వ్యవహరించడం లేదంటోంది. బహిరంగ సభల్లో రేవంత్ ఏం మాట్లాడుతున్నారో ప్రజలు గమనిస్తున్నారని.. అందుకే ఇప్పుడు కొంత రాగం అందుకున్నారని విమర్శిస్తోంది బీఆర్ఎస్.ప్రతిపక్ష పాత్ర పోషించాలని రేవంత్ సూచించడం విడ్డూరంగా ఉందంటోంది బీఆర్ఎస్. మూసీ నుంచి లగచర్ల వరకు..విద్యార్థుల ఫుడ్ పాయిజన్ ఘటనల నుంచి రైతు సమస్యల వరకు తాము ప్రజల తరఫున పోరాడుతూ ప్రతిపక్షంగా బాధ్యతాయుతంగా వ్యవహరిస్తున్నామంటోంది గులాబీ పార్టీ. ఏ విషయంలో మీరు సలహాలు కోరితే ఇవ్వలేదో చెప్పాలని ప్రశ్నిస్తోంది. ప్రభుత్వంగా అడ్డగోలు నిర్ణయాలు తీసుకుంటే ప్రజలు రోడ్డెక్కి ఆందోళన చేస్తున్నారని..దానికి తమను బద్నాం చేయడం ఎందుకంటోంది బీఆర్ఎస్. సమస్య ఎక్కడ ఉంటే తాము అక్కడ ఉంటున్నామని.. వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే రేవంత్..వాయిస్ మార్చేశారని మండిపడుతోంది బీఆర్ఎస్.డిసెంబర్ 9వరకు ప్రజా విజయోత్సవాలు జరగనున్నాయి. అదే రోజు సెక్రటేరియట్‌లో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమం ఉంది. వీటికి బీఆర్ఎస్ నేతలను ఇన్వైట్ చేస్తామంటున్నారు రేవంత్. మరి కేసీఆర్‌తో సహా గులాబీ నేతలు..ప్రజా విజయోత్సవాలకు వెళ్తారా..లేక ఇలాగే పోరుబాటను కంటిన్యూ చేస్తారా అన్నది చూడాలి.

## అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వీసీగా ప్రొఫెసర్ ఘంటా

హైదరాబాద్ యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 06: తెలంగాణలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీకి రాష్ట్ర ప్రభుత్వం వైస్ ఛాన్సలర్‌ను నియమించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వీసీగా ప్రొఫెసర్ ఘంటా చక్రపాణిని నియమిస్తూ ఉత్తర్వులు వెల్లడించింది. ఈ పదవిలో చక్రపాణి మూడేండ్ల పాటు కొనసాగనున్నారు. గతంలో అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో సోషియాలజీ డిపార్ట్‌మెంట్‌లో ప్రొఫెసర్‌గా చక్రపాణి విధులు నిర్వర్తించారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత టీఎస్‌పీఎస్సీ తొలి చైర్మన్‌గా ఘంటా చక్రపాణి సేవలందించారు.



**ఖమ్మం, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 06:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గంలో గులాబీ పార్టీ ఇంత వరకు గెలవలేదు ..తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత జరిగిన మూడు అసెంబ్లీ ఎన్నికలలో కారు పార్టీకి అక్కడ విజయం దక్కలేదు .. అయితే 2014 ఎన్నికల్లో వైసీపీ నుండి గెలిచిన తాటి వెంకటేశ్వర్లు. 2018 ఎన్నికల్లో తెలుగుదేశం నుంచి గెలిచిన మెచ్చా నాగేశ్వరరావులు తర్వాత పార్టీ ఫిరాయించి బీఆర్ఎస్ పార్టీలో చేరి ఆ పార్టీ ఎమ్మెల్యేలుగా కొనసాగారు. పార్టీ పిరాయించిన తాటి వెంకటేశ్వర్లుని 2018లో మెచ్చా నాగేశ్వరరావు ఓడిస్తే.. 2023లో బీఆర్ఎస్ నుంచి పోటీ చేసిన మెచ్చా నాగేశ్వరరావును ఓటర్లు ఓడించి ఇంటికి పంపించారు.అలాంటి అశ్వారావుపేట నియోజకవర్గంలో ఆ ఇద్దరు మాజీ ఎమ్మెల్యేల మధ్య జరుగుతున్న అంతర్గత పోరు గులాబీ కేడర్‌ని తీవ్ర గందరగోళంలోకి నెడుతోందంట. బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్న తాటి వెంకటేశ్వర్లు ? జిల్లా పార్టీ అధ్యక్షుడు రేగా కాంతారావు, మెచ్చా నాగేశ్వరరావులను పద్ధతి మార్చుకోవాలని హెచ్చరిస్తున్నారు ?తాను ఎన్నికల్లో ప్రచారం చేయకుండా ఉంటే గత ఎన్నికల్లో మెచ్చా నాగేశ్వరరావుకు డిపాజిట్లు కూడా వచ్చేవి కావని స్టేట్‌మెంట్లు ఇస్తున్నారు. నాగేశ్వరరావు ఇటీవల నియోజకవర్గంలోని మామిడి తోటలో తనకు సమాచారం లేకుండా రేగా కాంతారావుతో సమావేశం ఏర్పాటు చేయడంపై తాటి వెంకటేశ్వర్లు గుర్రుగా ఉన్నారంట. దానిపై తన మనసులో ఉన్న బాధను ఆయన తన అనుచరుల ముందు ఏకరువు పెడుతున్నారంట.నియోజకవర్గంలో ఇలాంటి తోట రాజకీయాలు మానుకొవాలని తాటి వెంకటేశ్వర్లు మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఘాటుగానే విమర్శించటంతో బీఆర్ఎస్ పార్టీలో ఉన్న వర్గ విభేదాలు రోడ్డున పడ్డట్లైంది. స్థానిక సంస్థల ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో పార్టీని ముందుండి నడిపించాల్సిన ఇద్దరు నాయకులు ఇలా ఇంచార్జ్ పదవి కోసం ఒకరిపై ఒకరు ఆరోపణలు చేస్తూ పార్టీ పరువును కాస్త బజారు కీడుస్తున్నారంటూ కార్యకర్తలు ఆందోళన చెందుతున్నారు.వాస్తవానికి గత ఎన్నికల్లో ఓడినప్పటి నుంచి మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు తనకు తానే పార్టీ ఇంచార్జ్ అని సోషల్ మీడియాలో ప్రచారం చేసుకుంటున్నారు. ఇదే తాజాగా ఇద్దరు మాజీ ఎమ్మెల్యేల మధ్య చిచ్చుకు కారణంగా మారిందనే టాక్ వినిపిస్తోంది. ఒకరినొకరు విమర్శించుకుంటూ పార్టీ పరువును బజారుకిడిస్తున్నారనే వాదనలు బలంగానే వినిపిస్తున్నాయి. అశ్వారావుపేట నియోజకవర్గంలో వాస్తవానికి ఈ ఇద్దరి నేతల మధ్య వైరం ఈ నాటిది కాదు. తెలంగాణ ఏర్పడిన తర్వాత జరిగిన ఎన్నికల్లో వైసీపీ నుండి తాటి వెంకటేశ్వర్లు. తెలుగుదేశం పార్టీ నుండి మెచ్చా నాగేశ్వరావు పోటీ చేయగా తాటి వెంకటేశ్వర్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు.గెలిచిన ఆరు నెలల్లోనే తాటి వెంకటేశ్వర్లు అధికారం చేపట్టిన గులాబీ పార్టీలో చేరిపోయారు. 2018 ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా తాటి వెంకటేశ్వర్లు పోటీ పార్టీ కార్యక్రమాలు చేస్తుండటం వాటికి జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు మద్దతు ఇస్తుండటం. పార్టీ కార్యక్రమాలపై సమాచారం ఇవ్వకపోవటం పట్ల తాటి వెంకటేశ్వర్లు ఆగ్రహంతో రగిలిపోతున్నారు.ఇటీవల మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు అధ్యక్షతన రాగా కాంతారావు దమ్మపేట మండలంలో పర్యటించారు..ఈ పర్యటనలో భాగంగా మెచ్చా నాగేశ్వరావుకు చెందిన ఓ కొబ్బరి తోటలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు.. ఈ సమావేశానికి ఎన్నికల సమయంలో పార్టీలో చేరిన సున్నం నాగమణి, భూక్యా ప్రసాద్, తాటి వెంకటేశ్వర్లు వంటి ముఖ్యనేతలకు సమాచారం అందలేదు..దీనితో ఆగ్రహించిన మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు దమ్మపేట మండల కేంద్రంలోని ఆయన స్వగృహంలో మీడియా సమావేశం ఏర్పాటుచేసి జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు, మెచ్చా నాగేశ్వరావుల పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.మెచ్చా నాగేశ్వరావు మామిడి, కొబ్బరి తోట రాజకీయాల మానుకోవాలని , పార్టీలో అందర్నీ కలుపుకుని పోవాలని హితవు పలుకుతూ మాట్లాడారు. ఒక దశలో తాను ఎన్నికల ప్రచారంలో పాల్గొనకపోయుంటే కనీసం బిఆర్ఎస్ పార్టీకి డిపాజిట్లు కూడా దక్కేవి కావన్నారు. అలానే రేగా కాంతారావు రాజకీయాల్లో తనకంటే జూనియర్ అని, తాను బూర్గంపాడు ఎమ్మెల్యేగా పనిచేసిన సమయంలో రేగా కాంతారావు పీఈటీ గా పనిచేస్తూ సెల్యూట్ కొట్టేవాడని అన్నారు.. జిల్లా అధ్యక్షుడిగా పనితీరు మార్చుకొకపోతే తనదారి తాను చూసుకుంటాననీ హెచ్చరికలు జారీ చేశారు. తాటి వెంకటేశ్వర్లు విమర్శల పై స్పందించిన రేగా కాంతారావు పార్టీలో ఉండటం ఇష్టం లేనివారే ఇలా మాట్లాడతారని యద్దేవా చేశారు. దాంతో ఇన్‌డైరెక్ట్‌గా తాటి వెంకటేశ్వర్లును పార్టీలో నుంచి పొమ్మని చెప్పినట్లైందన్న ప్రచారం జరుగుతుంది. రేగా కాంతారావు ఇలా స్పందించడానికి అసలు కారణం వేరే వుందంటున్నారు రాజకీయ విశ్లేషకులు.. గత ఏడాది జరిగిన ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ఇటీవల కాంగ్రెస్ పార్టీతో కలిసి పని చేస్తుండటంతో ఆయనను అనర్హుడిగా ప్రకటించాలని కోరుతూ బిఆర్ఎస్ కోర్టుకెక్కింది. ఆ స్థానానికి తిరిగి ఉపఎన్నిక వస్తుందేమోనని ఆశలు పెట్టుకున్న రేగా కాంతారావు,, భద్రాచలం నుండి పోటీ చేయాలని భావించారంట..అయితే తాటి వెంకటేశ్వర్లు అశ్వారావుపేట కాదంటే భద్రాచలానికి అయినా ఇన్చార్జిగా నియమించాలని పార్టీ అధిష్టానాన్ని కోరుతుండటంతో.. తన ఉనికికే ప్రమాదం వస్తుందని గ్రహించిన రేగా కాంతారావు ఆయన్ని టార్గెట్ చేస్తున్నారంట.జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ తుడిచిపెట్టుకొని పోవటంతో పార్టీని ముందుకు నడిపే నాథుడే కరువయ్యాడు. ఓ పక్క పార్టీ కార్యక్రమాలు నిర్వహించలేని పరిస్థితి.. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీచేసేందుకు అభ్యర్థులే కరువయ్యారంటున్నారు. పార్టీలో వున్న అరకొర నేతలు పక్క పార్టీల వైపు చూస్తున్నారు.. ఇలాంటి దయనీయ స్థితిలో ఉన్న పార్టీలో ఆ ముగ్గురి మధ్య నడుస్తున్న మూడుముక్కలాట పార్టీ వర్గాలకు అంతుపట్టకుండా తయారవుతుందంట.

# పార్టీల మధ్య గీతం, తెలంగాణ తల్లి విగ్రహం లొల్లి

**హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 06:** రాష్ట్రానికి అయినా రాష్ట్ర గీతం ఒకటే ఉంటుంది. ఆరాధించే తల్లి కూడా ఒకటే ఉంటుంది. కానీ తెలంగాణకు వచ్చేసరికి సీన్ మారుతోంది. మీ తల్లే మీదే..మా తల్లి మాదే. మీ గీతం మీదే..మా గీతం మాదే అన్నట్లుగా ఉంది పరిస్థితి. ప్రభుత్వం చెప్పిన మాట అపోజిషన్ వినదు. అప్పటి ప్రభుత్వం రూపొందించిన వాటిని ఇప్పటి ప్రభుత్వం ఒప్పుకోదు. దీంతో రాష్ట్రం ఏర్పడిన పదేళ్ల తర్వాత కూడా లొల్లి కంటిన్యూ అవుతోంది. ఇంతకీ రెండు తల్లులు, రెండు రాష్ట్ర గీతాల లొల్లి పతాకస్థాయికి చేరింది తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేళ్లు అయిపోయింది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్ర గీతం, తెలంగాణ తల్లి విగ్రహం..రాష్ట్ర చిహ్నం, రిజిస్ట్రేషన్ నెంబర్ ప్లేట్‌పై టీఎస్ అని పెట్టేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మళ్లీ కథ మొదటికి వచ్చింది. అధికారి పార్టీ తెలంగాణ తల్లిని ఓ రూపంలో కొలుస్తుంటే..అపోజిషన్ బీఆర్ఎస్ తాము ముందుగా రూపొందించిన తెలంగాణ తల్లినే ఆరాధిస్తుంది. ఇక రాష్ట్ర గీతం పరిస్థితి కూడా అంతే. జయజయహే తెలంగాణ విషయంలోనూ ఎవరి గీతం వారిదే అన్నట్లు అయిపోయింది సిచ్యువేషన్.మీ బీఆర్ఎస్ తల్లి మీదే, మా కాంగ్రెస్ తల్లి మాదే అన్నట్లుగా మరో తెలంగాణ తల్లి విగ్రహం సిద్ధం చేయిస్తున్నారు సీఎం రేవంత్. కేసీఆర్ తయారు చేయించిన తెలంగాణ తల్లి విగ్రహంలో ఆయన కూతురు కల్వకుంట్ల కవిత పోలికలు కనిపిస్తున్నాయని రేవంత్ రెడ్డి విమర్శించే వారు. తెలంగాణ తల్లి అంటే గడిలో ఉండే రాణీగారు కారని, రాష్ట్రంలో సామాన్య ప్రజలకు ప్రతీకగా ఉండాలంటూ చెప్పుకొచ్చారు. అప్పుడు మాట్లాడినట్లుగానే ఇప్పుడు తెలంగాణ తల్లి విగ్రహ రూపాన్ని మారుస్తున్నారు. డిసెంబర్ 9న సెక్రటేరియట్‌లో కొత్త రూపంలో తెలంగాణ తల్లిని ఏర్పాటు చేసేందుకు రెడీ అవుతోంది ప్రభుత్వం. ఇప్పటికే విగ్రహ తయారీ క్లైమాక్స్‌కు చేరుకున్నట్లు తెలుస్తోందితెలంగాణ తల్లి విగ్రహ రూపాన్ని మార్చడంపై బీఆర్ఎస్ అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తానన్న రేవంత్ వ్యాఖ్యలను ప్రస్తావిస్తున్నారు గులాబీ నేతలు. కేసీఆర్ మీద కోపంతో తెలంగాణ విగ్రహాన్ని మారుస్తున్నారని మండిపడుతున్నారు. కొత్త తెలంగాణ విగ్రహంలో సోనియా గాంధీ రూపం కనిపిస్తోందని విమర్శిస్తోంది బీఆర్ఎస్. ఈ క్రమంలోనే డిసెంబర్ 9న కొత్త రూపంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని పెట్టబోతున్నారు సీఎం రేవంత్. బీఆర్ఎస్ మాత్రం తాము మొదటి నుంచి ఆరాధిస్తున్న తెలంగాణ విగ్రహ రూపాన్నే అదే రోజు మేడ్చల్‌లో ఏర్పాటు చేస్తామంటోంది. ఇలా ఎవరి తల్లి వారిదే అన్నట్లుగా మారిపోయింది పరిస్థితి. బీఆర్ఎస్ హయాంలో రూపొందించి తెలంగాణ తల్లి రూపాన్ని కాంగ్రెస్ సర్కార్ ఒప్పుకోవడం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం డిజైన్ చేస్తున్న కొత్త తెలంగాణ తల్లి రూపాన్ని బీఆర్ఎస్ ఒప్పుకోవడం లేదు. ఇలా ఎవరికి తోచినట్లుగా వారు తెలంగాణ తల్లిని ఆరాధిస్తున్నారు.రాష్ట్ర గీతం జయజయహే తెలంగాణ విషయంలోనూ ఇదే రచ్చ జరుగుతోంది. పాత పాటనే తమ పార్టీ సమావేశాల్లో ఆలపిస్తూ వస్తోంది బీఆర్ఎస్. కాంగ్రెస్ నేతలు మాత్రం తాము అధికారంలోకి వచ్చాక మార్చిన గీతాన్ని ఫాలో అవుతున్నారు. వాహనాల నెంబర్ల ప్లేట్‌పై టీఎస్, టీజీ విషయంలోనూ ఎవరూ తగ్గడం లేదు. తెలంగాణ రాష్ట్ర చిహ్నాం మార్చినప్పుడు కూడా బీఆర్ఎస్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. రాజకీయ ఎత్తుగడల్లో భాగంగా ఎవరూ తగ్గడం లేదు. పదేళ్లు ఓ రూపంలో తెలంగాణ తల్లిని, గీతాన్ని ఆలపించిన జనాలకు ఇప్పుడు కొత్త తల్లి, కొత్త గీతం అందుబాటులోకి తేవడం ఏంటన్న చర్చ తెరమీదకు వస్తోంది. రాష్ట్రం ఏర్పడిన పదేళ్ల తర్వాత కూడా తెలంగాణ తల్లి, రాష్ట్ర గీతం మీద ఈ పంచాయితీ ఏంటని ఉద్యమకారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అధికార, ప్రతిపక్షాలు రాజకీయాలకు పోయి రాష్ట్ర పరువు తీస్తున్నారని మండిపడుతున్నారు ఉద్యమకారులు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో పదేళ్ల పాలన పూర్తయ్యాక..ఇప్పుడు ఎవరి తల్లి వారిదే..ఎవరి గీతం వారిదే అని నడుచుకుంటూ వెళ్తే ఎలా ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికే ఊరూరా పాత తెలంగాణ తల్లి విగ్రహాలు ఉన్నాయి. వాటి పరిస్థితి ఏంటని అడుగుతున్నారు. ఏ తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఫాలో కావాలి..ఏ గీతాన్ని ఆలపించాలో సాధారణ ప్రజలకు అర్థం కావట్లేదని..ఈ కన్ఫ్యూజన్‌కు ఎండ్ కార్డ్ వేయాలని కోరుతున్నారు. తెలంగాణ తల్లి, రాష్ట్ర గీతంపై అధికార, విపక్షాల పట్టుదలలు ఎంతవరకు వెళ్తాయో చూడాలి మరి.

## -మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి



హైదరాబాద్, డిసెంబర్ : తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లను ఆహ్వానిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఇందుకోసం వారిని సమయం ఇవ్వాలని కోరినట్లు చెప్పారు. వారు అపాయింట్ మెంట్ ఇస్తే ప్రభుత్వం తరపున ఆహ్వానిస్తామన్నారు. సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు విపక్ష నేతలను ఆహ్వానించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. కేసీఆర్, కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లను ఆహ్వానిస్తామని సీఎం రేవంత్ రెడ్డి నిన్ననే చెప్పారని గుర్తు చేశారు. వారు ఈ నెల 9న జరగనున్న ఈ కార్యక్రమానికి రావాలని విజ్ఞప్తి చేశారు.

# వాహనాల క్రమబద్దీకరణకు స్క్రాప్ పాలసీ

**హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 06:** ఇప్పటికే మహాలక్ష్మి ఉచిత బస్సు పథకంతో ఇబ్బంది పడుతున్న ఆటోలకు ఇది మరో షాకింగ్ న్యూస్..! ఢిల్లీలో పెరిగిపోతున్న వాయు కాలుష్యాన్ని దృష్టిలో పెట్టుకుని తెలంగాణ ప్రభుత్వ అలర్ట్ అయింది. వాయు కాలుష్యం ఎక్కువగా వెదజల్లే వాహనాల క్రమబద్ధీకరణకు కొత్త పాలసీని అమలు చేయాలని నిర్ణయించింది తెలంగాణ ప్రభుత్వం. అందులో భాగంగా 15 సంవత్సరాలు దాటిన వాహనాలకు సరికొత్త స్క్రాప్ పాలసీని తీసుకొచ్చింది. అంతేకాకుండా డీజిల్ వాహనాలను నగర శివారు ప్రాంతాలకే పరిమితం చేయాలని భావిస్తోంది. కాలుష్యం ఎక్కువగా పెరిగిపోతుడడంతో హైదరాబాద్ మహానగరంలో డీజిల్ వాహనాలపై ఆంక్షలు విధించేందుకు సిద్ధమవుతోంది రాష్ట్ర ప్రభుత్వం. అందులో భాగంగా హైదరాబాద్‌లో నడుస్తున్న ఆర్టీసీ బస్సుల్లో 90% బస్సులు డీజిల్ వాహనాలే. అందుకని డీజిల్ బస్సులను ఔటర్ రింగ్ రోడ్డు అవతలకు తరలించాలని నిర్ణయించింది. ఇక, మూడు వేల కొత్త ఎలక్ట్రిక్ బస్సులను కొనుగోలు చేసి హైదరాబాద్‌లో తిప్పనున్నారు. ఇక, బస్సుల తర్వాత అత్యధికంగా రోడ్ల మీద నడిచే వాహనాల్లో ఆటోలు కూడా ప్రధానం. అందుకనే డీజిల్‌తో నడిచే ఆటోలను కూడా ఔటర్ రింగ్ రోడ్డు బయటకు తరలించాలని రింగ్ రోడ్డు లోపల తిరిగేందకు ఎలక్ట్రిక్ ఆటోలకు మాత్రమే పర్మిషన్ ఇవ్వాలని ప్రభుత్వం ఆలోచిస్తుంది.ఈ విషయాన్ని స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి గురువారం జరిగిన రవాణా శాఖ ఉత్సవాల్లో ప్రకటించారు. భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన గాలి అందించాలంటే కాలుష్యరహిత నగరంగా హైదరాబాద్‌ను అభివృద్ధి చేసుకొందామని సీఎం పిలుపునిచ్చారు. ప్రత్యేకంగా హైదరాబాద్ నగరాన్ని కాలుష్యం నుంచి కాపాడాలంటే ఎట్టి పరిస్థితుల్లో డీజిల్ వాహనాలు తిరగకూడదని చెప్పారు. డీజిల్ బస్సులను ఔటర్ రింగ్ రోడ్డు వరకే పరిమితం చేయాలని సూచించారు. అలాగే డీజిల్ ఆటోలను సైతం నగర శివారులకు తరలించాలని భావిస్తున్నట్లు తెలిపారు. అయితే, ఎలక్ట్రిక్ బస్సులు వాడాలనుకోవడం సరే, కానీ ఇప్పటికే మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు స్కీం తో ఆదాయ కోల్పోయిన ఆటోలకు ఇప్పుడు డీజిల్ ఆటోలకు సిటీలో తిరగనివ్వమని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే అది కచ్చితంగా షాకింగ్ న్యూస్ అంటున్నారు. అయితే దీనిపై ఇప్పుడు ఆటో యూనియన్ ఎలా స్పందిస్తాయో చూడాలి. హైదరాబాద్ మహానగరంలో దాదాపుగా ఆటోలన్ని ఎల్పీజీ తో నడుస్తూ ఉన్నాయి. అయితే హైదరాబాద్‌లో నడుస్తున్న డీజిల్ ఆటోల సంఖ్య ఎంత అనేది తెలితే ఈ నిర్ణయం వల్ల ఆటో యూనియన్ నుంచి వ్యతిరేకత ఎంత మేర వస్తుందనేది అంచనా వేయొచ్చు..! కాలుష్యాన్ని తగ్గించాలనుకోవడం మంచి ఆలోచన. డీజిల్ వాహనాలను ఔటర్ రింగ్ రోడ్డు లోపల తిరగవద్దనుకునే ఆలోచన మంచిదే..! కానీ దానివల్ల ఆటో వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలు మాత్రం నగరంలో డీజిల్ ఆటోలు తిరగకూడదని నిర్ణయం వల్ల ఇబ్బంది పడటం తప్పని పరిస్థితిలో కనిపిస్తుంది..

# 51 గ్రామాల విలీనానికి లైన్ క్లియర్



**హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 6:** ఓఆర్ఆర్ పరిధిలోని గ్రామాల విలీనానికి లైన్ క్లియర్ అయింది. మున్సిపాలిటీల్లో 51 గ్రామాల విలీనానికి ప్రభుత్వం ఇచ్చిన ఆర్డినెన్స్‌కు హైకోర్టులో అడ్డంకులు తొలగిపోయాయి. పంచాయతీల విలీనాన్ని వ్యతిరేకిస్తూ.. మాజీ సర్పంచులు వేసిన పిటిషన్‌ను కొట్టేసింది హైకోర్ట్.పెద్ద అంబర్‌పేట, శంషాబాద్, నార్సింగి, తుక్కుగూడ, మేడ్చల్, దమ్మాయిగూడ, నాగారం, పోచారం, ఘట్‌కేసర్, గుండ్లపోచంపల్లి, తూంకుంట మున్సిపాలిటీల్లో 51 గ్రామాలు విలీనం కానున్నాయి. మేడ్చల్ జిల్లాలో మొత్తం 28 గ్రామాలు ఏడు మున్సిపాలిటీల్లో విలీనం చేస్తున్నారు. అలాగే రంగారెడ్డి జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీల్లో 12 గ్రామాలు, సంగారెడ్డి జిల్లాలో రెండు మున్సిపాలిటీల్లో 11గ్రామాలు విలీనం కానున్నాయి. ఈ గ్రామాలన్నీ కూడా ఔటర్ రింగు రోడ్డుకు అనుకున్న గ్రామాలే. శివారు గ్రామాలు మున్సిపాలిటీల్లో విలీనం తర్వాత వీటన్నింటినీ గ్రేటర్‌లో కలిపే అవకాశం ఉంది. పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీలో బాచారం, గౌరెల్లి, తారామతిపేట పంచాయతీలు విలీనం కానున్నాయి. శంషాబాద్ మున్సిపాలిటీలో.. బహదూర్‌గూడ, పెద్దగోల్కొండ, చిన్నగోల్కొండ, హమీదుల్లానగర్, రషీద్ గూడ, ఘంసీమిగూడ విలీనం అవుతాయి. నార్సింగి మున్సిపాలిటీలో మీర్జాగూడ గ్రామపంచాయతీ విలీనం కానుంది. తుక్కుగూడ మున్సిపాలిటీలో హర్షగూడ గ్రామపంచాయతీ.. మేడ్చల్ మున్సిపాలిటీలో పూడూరు, రాయిలాపూర్ గ్రామపంచాయతీలు విలీనమవుతాయి. దమ్మాయిగూడ మున్సిపాలిటీలో.. కీసర, యాద్గిరిపల్లి, అంకిరెడ్డిపల్లి, చీర్యాల, నర్సపల్లి, తిమ్మాయిపల్లి గ్రామాలు కలవనున్నాయి. నాగారం మున్సిపాలిటీలో బోగారం, గోదాముకుంట, కరీంగూడ, రాంపల్లి దాయార గ్రామాలు విలీనమవుతాయి. పోచారం మున్సిపాలిటీలో.. వెంకటాపూర్, ప్రతాపసింగారం, కొర్రెముల, కాచివానిసింగారం, చౌదరిగూడ విలీనం కానున్నాయి. ఘట్‌కేసర్ మున్సిపాల్టీలో.. అంకుషాపూర్, ఔషాపూర్, మాదారం, ఏదులాబాద్, ఘనాపూర్, మర్పల్లిగూడ విలీనమవుతాయి. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో మునీరాబాద్, గౌడవెల్లి పంచాయతీలు, తూంకుంట మున్సిపాలిటీలో.. బొంరాసిపేట, శామీర్ పేట, బాబాగూడ పంచాయతీలు విలీనం కానున్నాయి.విలీన ప్రక్రియతో రెండు, మూడునెలల్లో జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికలు ఇక్కడి గ్రామాల్లో జరిగే అవకాశం లేదు. ప్రస్తుతం కొనసాగుతున్న మున్సిపాలిటీల పదవీకాలం కూడా వచ్చే ఏడాది జనవరితో పూర్తికానుంది. ఆ తర్వాత ఇప్పుడు విలీనమైన 51 గ్రామపంచాయతీలతో కలిపి ఎన్నికలు నిర్వహించనున్నారు. మరోవైపు పంచాయతీల విలీనంపై ఆయా గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపాలిటీల్లో విలీనంతో తాము ఉపాధి పనులు కోల్పోవడంతో పాటు.. పన్నుల భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# బంగాళాఖాతంలో మరో అల్పపీడనం!

**హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 6:** దక్షిణాదిన దడ పుట్టించిన ఫెంగల్ తుఫాన్ తీరం దాటడంతో అంతా హమ్మయ్య అనుకున్నారు. ఫెంగల్ తుఫాను బలహీనపడి అల్పపడీనంగా మారి అరేబియా సముద్రంలోకి ప్రవేశించింది. దీంతో ఇప్పట్లో వానలు మళ్లీ రావులే అని జనాలు సంబరపడ్డారు. కానీ ఇంతలో వాతావరణ శాఖ మరో సంచలన వార్త అందించింది. తాజాగా బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడనున్నట్టు వాతావారణ శాఖ వెల్లడించింది. ఈ మేరక శుక్రవారం వాతావరణ శాఖ ప్రకటన జారీ చేసింది. దీని ప్రభావంతో తెలంగాణలోని పలు జిల్లాలో వాతావరణం మేఘావృతమై ఉంటుంది. కొన్ని ప్రాంతాల్లో మోస్తరు వర్షం కురుస్తుందని తెలిపింది. డిసెంబర్ 6,7 తేదీల్లో ఏర్పడే ఆవర్తనం దక్షిణ దిశగా పయనించే అవకాశం ఉన్నట్టు పేర్కొంది. అది డిసెంబర్ 7 నాటికి అల్పపీడనంగా మారనున్నట్లు భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ప్రకటించింది. అది వాయువ్య దిశగా పయనించి డిసెంబర్ 12 నాటికి తమిళనాడు-శ్రీలంక తీర రేఖకు చేరుకుంటుందని అంచనా. దీని ప్రభావంతో తమిళనాడులోని దక్షిణ కోస్తా జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నాయి. చెన్నైలోని కొన్ని ప్రాంతాలు, దాని శివారు ప్రాంతాల్లో శుక్రవారం ఉరుములు, మెరుపులతో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని చెన్నై వాతావరణ శాఖ తెలిపింది. డిసెంబర్ 12, 13 తేదీల్లో తమిళనాడులోని దక్షిణ కోస్తా జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని %×వీణ% అంచనా వేసింది. తీరం వెంబడి బలమైన గాలులు వీస్తాయని, సముద్రం అల్లకల్లోలంగా ఉంటుందని హెచ్చరించింది. ఈ రోజుల్లో మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లవద్దని సూచించారు.కాగా ఇప్పటికే ఫెంగల్ తుఫాను ప్రభావం నుంచి నెల్లూరు, తిరుపతి, రాయలసీమ జిల్లాలు, అటు తమిళనాడు కోలుకోక ముందే తాజాగా బంగాళాఖాతంలో మరో అల్పపీడనానికి అనువైన పరిస్థితులు నెలకొనడంతో రైతులు ఆందోళ చెందుతున్నారు. ఆరుగాలం పండించిన పంట ఎక్కడ నీటపాలవుతుందోనన్న భయంతో అందిన కాడికి అమ్మేసుకుంటున్నారు. ఇక ఏపీలో నేడు, రేపు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడనున్నాయి. మరికొన్నిచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉంది.



సిద్దిపేట, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 6: న్యాయవాదుల సంఘం సిద్దిపేట ఆధ్వర్యంలో జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ హాల్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించి ఘన నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు షాడగొండ జనార్ధన రెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో పాటు స్వతంత్రం సిద్ధించిన పాకిస్తాన్ ఇప్పటికీ ఆర్థిక రాజకీయ సామాజిక అస్థిరతగా ఉందని, కానీ భారతదేశానికి అంబేద్కర్ అందించిన రాజ్యాంగం వల్ల స్థిరత్వంగా ప్రభుత్వాలు, ప్రజలు, శాంతియుతంగా జీవిస్తున్నామంటే అది అంబేద్కర్ ఆలోచనవల్లే అన్నారు, మనగలుగుతున్నారని అన్నారు, ఈ కార్యక్రమంలో సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ కాంతారావు, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ ముదిరాజ్, కోశాధికారి కర్రోళ్ల బాబు, మహిళా రిప్రెసెంటేటివ్ కే.సూర్యకళ సీనియర్ న్యాయవాదులు చీఫ్ డిఫెన్స్ కౌన్సిల్ నాయిని బాలయ్య, తుంగ కనకయ్య, ఏ.బాపూరావు, ఆత్మ రాములు, మల్లికార్జున్, ఆదినారాయణ యాదవ్, కమాలుద్దీన్, బాబు, సాగర్, మహిళా న్యాయవాదులు లావణ్య,అనురాధ తదితర న్యాయవాదులందరూ అధిక సంఖ్యలో పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

ఈ నేపథ్యంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఈరోజు మీడియాతో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇకపై ఏ సినిమాకు కూడా బెనిఫిట్ షోకు అనుమతులు ఇవ్వబోమని ఆయన తేల్చి చెప్పారు. నగరంలో బెని ఫిట్ షోలు వేయడం వల్ల శాంతిభద్రతలకు విఘాతం కలుగుతుందని, కుటుంబంతో కలిసి సరదాగా సినిమా చూసేందుకు వచ్చినవారు తమ కుటుంబ సభ్యురాలిని కోల్పోవడం తనను ఎంతో బాధించిందని, ఆర్టీసీ క్రాస్ రోడ్డులో ఉన్న సంధ్య థియేటర్ లో కుటుంబంతో కలిసి సినిమా చూసేందుకు అల్లు అర్జున్ వచ్చారు. దిల్ సుఖ్ నగర్ కు చెందిన రేవతి (39), ఆమె కూడా సినిమా చూసేందుకు వచ్చారు. బన్నీ వచ్చిన సమయంలో ఎవరూ ఊహించని విధంగా తొక్కిసలాట జరిగింది.. ఈ తొక్కిసలాటలో రేవతి, కుమారుడు శ్రీతేజ్ ఊపిరాడక అపస్మారక స్థితిలోకి వెళ్లారు. దీన్ని గమనించిన పోలీసులు ఆమెకు సీపీఆర్ చేసినా లాభం లేకపోయింది. వెంటనే ఆమెను ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే ఆమె ప్రాణాలు కోల్పోయిందని వైద్యులు నిర్ధారించారు. ఈ ఘటన తెలుగు రాష్ట్రాల్లో విషాదాన్ని నింపింది. మహిళ మృతిపై 'పుష్ప' టీమ్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది. మృతురాలి కుటుంబానికి అండగా నిలబడతామని ప్రకటించింది..

సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 6: రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణకారుల సంక్షేమానికి స్వర్ణకార ఫెడరేషనన్ ఏర్పాటు చేసి స్వర్ణకారుల జీవన ప్రమాణాలను మెరుగుపర్చాలని స్వర్ణకార సంఘం రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షులు తొగిటి మురళి అన్నారు. ఆంధ్రప్రదేశ్ స్వర్ణకార సంఘం అధ్యక్షులు కర్రి వేణు మాధవ్ శుక్రవారం జిల్లా కేంద్రానికి రావడంతో ఆయనను ఘనంగా సన్మానించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రధాన భాగమైన స్వర్ణకార, వృత్తి కళాకారులు నేడు ఉపాధి కరువై వృత్తి ని వదలలేక ఇతర పనులు చేయలేక అప్పుల బాదతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అక్కడి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం బ్యాంకు లోన్ ద్వారా బంగారు బిస్కట్లను స్వర్ణకారులకు అందిస్తున్నారని, అలాగే స్వర్ణకార ఫెడరేషన్ ఏర్పాటు చేసి స్వర్ణకారుల అభివృద్ధికి పాటుపడుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏర్పాటు చేసినట్లుగా మన రాష్ట్రంలో కూడా స్వర్ణకార ఫెడరేషన్ ఏర్పాటు చేయాలని ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర గౌరవ సలహాదారుల నారాయణ్ దాసు రామాచారి, జిల్లా ఉపాధ్యక్షులు అనుముల బ్రహ్మాచారి, రాగి శ్రీనివాసచారి, అనుముల గోవిందచారి, భాస్కరాచారి, రహీం, రమేష్, తంగేళ్లపల్లి లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

## మత్స్యావతారంలో పిల్లలమర్రి చెన్నకేశవ స్వామి



సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 6: సూర్యాపేట జిల్లా పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని పిల్లలమర్రి శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానంలో శుక్రవారం సందర్భంగా ఆలయ అర్చకులు ముడుంబై రఘువరన్ ఆచార్యులు స్వామివారిని మత్స్యావతారంలో అలంకరించి పూజలు చేశారు. శుక్రవారం కావడంతో ఆలయానికి భక్తులు పోటెత్తారు. అర్చకులు మాట్లాడుతూ ఆలయంలో కొలువుదీరిన లక్ష్మీనాధునికి ప్రతి శుక్రవారం విశేష పుష్పాలంకరణ ఫలాలంకరణ సేవా కార్యక్రమాలు జరుగుతాయని ప్రతినెల శుక్లపక్ష ఏకాదశి నాడు స్వామివారి మాస కల్యాణము, ప్రతి నెల రెండో శనివారం సాయంత్రం ఏడు గంటలకు సహస్రదీపాలంకరణ సహిత ఊంజల్ (ఉయ్యాల) సేవ నిర్వహిస్తామని తెలిపారు. ఆలయ చైర్మన్ గూగంటి రాజాబాబు రెడ్డి మాట్లాడుతూ పురాతన ఆలయాలకు ప్రసిద్ధి చెందిన పిల్లలమర్రి చెన్నకేశవ స్వామివారి ఆలయంలో విశేష పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ నెల 16వ తేదీన ధనుర్మాస వ్రత మహోత్సవాలు ప్రారంభం అవుతున్నాయని అన్నారు. ఒన్ కార్యక్రమాలలో ప్రతి ఒక్కరు కూడా భక్తిశ్రద్ధలతో పాల్గొని నెలరోజుల పాటు జరిగే ధనుర్మాసం వత మహోత్సవాలను ఘనంగా పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కందగట్ల రాంబాబు మంగపండ్ల మల్లికార్జున్ చెరుకుపల్లి క్రిష్టయ్య చెరుకుపల్లి సైదమ్మ మల్లయ్య తూటిపల్లి జానయ్య గంపల శంకర్ అంకంభిక్షం మహిళా భక్తులు ముడుంబై సారిక,గూకంటి స్వరూప,గవ్వ విజయలక్ష్మి, సువర్ణ,అహల్య తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు.

### ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మేడి కృష్ణ మాదిగ



సూర్యాపేట యదార్థవాది జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 6: భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా తుమ్మల పెన్పహాడ్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మేడి కృష్ణ మాదిగ, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మేడి కృష్ణ మాదిగ మాట్లాడుతూ దళిత జాతి హక్కుల కోసం, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, భారతిజాతి బాగుకోసం భారత రాజ్యాంగాన్ని రచించి, ప్రజాస్వామ్య దేశంగా మనదేశాన్ని సర్వోన్నతంగా నిలపడానికి అహర్నిశలు కృషిచేసిన అక్షరయోధుడు అంబేద్కర్ అని ఆ మహనీయుని సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి తిప్పర్తి గంగరాజు, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు పిడమర్తి ఉమేష్, ఎంఎస్పి అధికార ప్రతినిధి పిడమర్తి శీను, గ్రామ అధ్యక్షులు పిడమర్తి రాములు, పొట్ట పెంచల వెంకన్న, పొట్ట పెంజర రాంబాబు, కోట వెంకన్న రమేష్ చింటూ తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి వధువుకు పుస్తె మట్టెలు



సిద్దిపేట, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 6:అందించిన సిద్దిపేట పట్టణ పద్మశాలి సమాజం మాజీ అధ్యక్షుడు కాముని రాజేశం శుక్రవారం సిద్దిపేట కేసీఆర్ నగర్ రెండు పడకల ఇండ్లు లో నివాసముంటున్న నిరుపేద కుటుంబానికి చెందిన కూరపాటి పుష్ప- బాలరాజు ఏకైక పుత్రిక రుచిత ( భార్గవి ) వివాహానికి సిద్దిపేట పద్మశాలి సమాజం మాజీ అధ్యక్షుడు కాముని రాజేశం కుటుంబ సభ్యులు పుస్తె మట్టెలను అందజేశారు. కాముని రాజేశం మాట్లాడుతూ సిద్దిపేట పట్టణంలోని నిరుపేదలకు సేవ చేయడంలో ఎంతో ఆనందంగా ఉంటుందని, సమాజంలో కొంత మంది అహనిషలు కష్టపడ్డ ఉన్నత వర్గంగా ఎదగలేక పోవచ్చు కానీ వారి ఆత్మాభిమానం ముందు మనం ఎంతిచ్చిన తక్కువే.. పేదవారికి సేవచేయంలో ఉన్న తృప్తి కోట్లు సంపాదించినరదని, నేను చేసిన సహాయం చాల చిన్నదాని కాముని రాజేశం అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట పద్మశాలి సమాజం మాజీ ఉపాధ్యక్షుడు ఇప్ప కాయల శ్రీహరి మామిడాల తిరుపతి కాముని నగేశ్ పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికుల సమక్షంలో కుమార్తె పుట్టినరోజు వేడుకలు

### పారిశుధ్య కార్మికుల సమక్షంలో కుమార్తె పుట్టినరోజు వేడుకలు




సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 6: సెలెబ్రిటీలు, విఐపి లు, రాజకీయ నాయకుల సమక్షంలో పుట్టిన రోజును ఎంత ఆడంబరంగా జరుపుకుంటే అంత గొప్ప అని భావిస్తున్న నేటి సమాజంలో వినూత్న ఆలోచన చేసిన ఆ దంపతులు తమ కుమార్తె పుట్టిన రోజు వేడుకలను పారిశుధ్య కార్మికుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. పారిశుధ్య కార్మికులతో కలసి కేక్ కట్ చేయించి, సహపంక్తి భోజనాలు చేయడంతో పాటు వారికి శాలువా తో సత్కరించారు జిల్లా కేంద్రంలోని మిని ట్యాంక్ బండ్ సమీపంలోని రజిత కంప్యూటర్ ఎంబ్రాయిడరీ వర్క్స్ నిర్వాహకురాలు ఐతబోయిన రజిత రాంబాబు గౌడ్. శుక్రవారం వారి కుమార్తె ఐతబోయిన శరణ్య 15వ జన్మదిన వేడుకలను పారిశుధ్య కార్మికులతో కలసి వారు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు నిత్యం మన మంచి కోసం మన ఆరోగ్య పరిరక్షణ కోసం పని చేస్తున్న పారిశుధ్య కార్మికులు కూడా మన కుటుంబ సభ్యులే, మన బందువులే వారితో కలసి కుమార్తె శరణ్యతో కేక్ కట్ చేయించారు. అనంతరం ఇంటిలో పారిశుధ్య కార్మికులతో కలసి సహపంక్తి భోజనాలు చేసి పారిశుధ్య కార్మికుల పట్ల తమకున్న అభిమానాన్ని చాటుకున్నారు. ఇన్ని సంవత్సరాలుగా పారిశుధ్య కార్మికులుగా పనిచేస్తున్న తమని ఇలా ఎవరు పిలవలేదని, ఇంటికి పిలిచి తమతో పాటు కలిసి భోజనం చేసిన రాంబాబు కుటుంబ సభ్యులకు ఈ సందర్భంగా మున్సిపల్ కార్మికులు కృతజ్ఞతలు తెలిపారు. ఎలాంటి ఆడంబరాలకు పోకుండా పట్టణంలో పారిశుధ్య నివారణకు నిరంతరం కృషి చేస్తున్న పారిశుధ్య కార్మికులతో కలసి తమ కుమార్తె శరణ్య పుట్టిన రోజు వేడుకలు జరిపిన ఐతబోయిన రజిత రాంబాబుగౌడ్ దంపతులను పట్టణానికి చెందిన పలువురు అభినందించారు.

## ఘనంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి



మెదక్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 6: మెదక్ జిల్లా భారతీయ రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయంలో ఘనంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. శుక్రవారం పట్టణ పార్టీ కన్వీనర్ కౌన్సిలర్ మామిళ్ల ఆంజనేయులు కౌన్సిలర్లు, కో కన్వీనర్ కృష్ణ గౌడ్, నాయకులు కలసి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంటరానితనం, అసమానతలు, వివక్షాలపై అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుడు, కోట్ల మంది జీవితాల్లో వెలుగు నింపిన మహానుభావుడు అంబేద్కర్ అని అన్నారు. నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ సృష్టికర్త, న్యాయ కోవిదుడు, రాజ్యాంగం ద్వారా దేశానికి దశ, దిశ చూపిన మహానుభావుడు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు వంజరి, జయరాజ్, ఆర్కే, శ్రీనివాస్ భీమరి కిషోర్,మాజీ కౌన్సిలర్లు సోహెల్, పట్టణ కోకన్వీనర్.జుబేర్ అహ్మద్, నాయకులు మహమ్మద్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రులు తెలంగాణ ఆవిష్కరణకు రావాలి.

### -మంత్రి కొన్నం ప్రభాకర్..



హుస్నాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 6: హైదరాబాద్ లోని డాక్టర్ అంబేద్కర్ సచివాలయంలో తెలంగాణ విగ్రహ ఆవిష్కరణకు రావాల్సిందిగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి ,బండి సంజయ్ లను ఆహ్వానిస్తున్నామని, మా ఆహ్వానాన్ని అంగీకరిస్తు రావాలని రవాణా, సంక్షేమ శాఖ హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిన్న చెప్పిన విధంగా ప్రతిపక్ష నాయకులు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లను ఈ నేల 9న జరిగే తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కు ఆహ్వానించడానికి వారి సిబ్బందికి సమాచారం ఇచ్చి సమయం ఇవ్వాల్సిందిగా అడుగుతున్నాం..వాళ్ళు సమయం ఇచ్చిన దాని ప్రకారంగా పోయి వాళ్ళందరికీ తెలంగాణ ప్రభుత్వం పక్షాన ఆహ్వానం ఇవ్వడం జరుగుతుందని, వారు ఈ సమావేశానికి రావాల్సిందిగా తెలంగాణ ప్రభుత్వం తరుపున విజ్ఞప్తి చేస్తున్నామని శుక్రవారం మంత్రి పత్రిక ప్రకటనలు తెలిపారు.

## పిడిఎస్ రైస్ పట్టుకున్న పోలీసులు



పెద్దపల్లి, యదార్థవాది ప్రతినిధి, 6: టాటా ఏసీ ఆటో ట్రాలీ వాహనంలో అక్రమంగా రవాణా చేస్తున్న 25 క్వింటాళ్ళ పిడిఎస్ రైస్ పట్టుకున్న పెద్దపల్లి టాస్క్ ఫోర్స్ పోలీసులు.. రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గోదావరిఖని నుండి పిడియస్ రైస్ అక్రమ రవాణా చేస్తున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు పెద్దపల్లి టాస్క్ ఫోర్సు సిఐ రమేష్ బాబు ఆధ్వర్యంలో, ఎస్ఐ రాజేష్, టాస్క్ ఫోర్సు సిబ్బంది అర్ధరాత్రి సమయం లో గంగా నగర్ వద్ద గోదావరిఖని నుండి వస్తున్క టాటా ఏసీ ట్రాలీ నెంబర్ ఏపి 15 టిఏ 8728 లో అక్రమంగా తరలిస్తున్న 25 క్వింటల్ల పిడిఎస్ రైస్ ని పట్టుకోరు.. నిందితుడు దర్శన్ తండ్రి రాము వయస్సు 21 కులం మాదిగ, ఆటో డ్రైవర్, ఎన్టీఆర్ నగర్ మంచిర్యాల పట్టుకున్నారు.. తదుపరి విచారణ నిమిత్తం స్వాదినపరుచుకున్న 25 క్వింటాళ్ల పిడిఎస్ రైస్, టాటా ఏసీ ట్రాలీ ఆటోను మరియు నిందితుడిని గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో అప్పగించారు..




# పుష్ప 2 ది రూల్ మ్యూజిక్‌లో 90 శాతం క్రెడిట్ నాదే



టాలీవుడ్‌లో ఉన్న టాలెంటెడ్ మ్యూజిక్ కంపోజర్లలో టాప్‌లో ఉంటాడు దేవీ శ్రీ ప్రసాద్. ఈ స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ ఎన్నో సూపర్ హిట్ ఆల్బమ్స్ అందించాడని తెలిసిందే. మైత్రీ మూవీ మేకర్స్–సుకుమార్–దేవీ శ్రీ ప్రసాద్ ఆల్‌టైమ్ హిట్ కాంబినేషన్ అని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఈ ముగ్గురి కాంపౌండ్ నుంచి వచ్చిన సినిమాలు బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిచాయి. అయితే పుష్ప 2 ది రూల్ కంపోజిషన్ వచ్చేసరికి మేకర్స్‌కు, డీఎస్పీకి మనస్పర్థలు వచ్చాయని ఇప్పటికే నెట్టింట వార్తలు కూడా రౌండప్ చేస్తున్నాయి. ఎవరూ క్రెడిట్ ఇవ్వరని, తీసుకోవాల్సిందేనని, అది పేమెంట్ అయినా, స్క్రీన్‌పై క్రెడిట్ అయినా తప్పదని పుష్ప 2 ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో కామెంట్స్ కూడా చేశాడు దేవీ శ్రీ ప్రసాద్. తాజాగా పుష్ప 2కు పనిచేసిన మరో మ్యూజిక్ డైరెక్టర్ శ్యామ్ సీఎస్ కామెంట్స్ హాట్ టాపిక్‌గా మారాయి. పనిని మొదలుపెట్టేముందు నేను స్క్రిప్ట్‌ను చదవలేదు. ఎందుకంటే ఎడిటింగ్ అయిన తర్వాత టీంలో జాయిన్ అయ్యా. అయితే నేను సినిమా మొత్తానికి సంగీతం అందించా. దేవీ శ్రీ ప్రసాద్ సంగీతంలో మేకర్స్ కొంత భాగాన్ని ఉంచినప్పటికీ.. క్లైమాక్స్ ఫైట్‌తోపాటు బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌లో 90 శాతం క్రెడిట్ నాదే. పుష్ప 2 భారీ ప్రాజెక్ట్. ప్రేక్షకుల దృష్టికోణంలోనే సినిమాను తెరకెక్కించా. నేను పుష్ప 2 కోసం పైపు పరికరాలను ఉపయోగించాను. ఏఐని ఉపయోగించి వాయిస్‌ని సృష్టించి.. దాని ఇన్‌స్ట్రుమెంటల్‌గా మార్చాను. ఇది ఫ్రెష్ సౌండ్ ఫీల్ ఇస్తుంది. ప్రజలు ఈ సంగీతాన్ని ఆస్వాదిస్తారని ఆశిస్తున్నామని చెప్పుకొచ్చాడు శామ్ సీఎస్. అయితే ఈ సినిమా దేవిశ్రీ ప్రసాద్‌దేనని చెప్పిన శ్యామ్.. నిర్మాణ పనులు త్వరగా ముగించాల్సి రావడంతో మేకర్స్ తనను టీంలోకి తీసుకొచ్చారని చెప్పాడు.

టైంకు పాట ఇవ్వలేదని కంప్లైయింట్స్..: పాటలు లేటని, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ లేటని తనను అంటూనే ఉంటారని,. ఇప్పుడు కూడా ఫంక్షన్‌కు ఆలస్యంగా వచ్చానని ఫీలయ్యారని, ఈ విషయంలో తననేం చేయమంటారని తనదైన స్టైల్‌లో ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో చురకలంటించాడు డీఎస్పీ. ఎవరూ క్రెడిట్ ఇవ్వరని, తీసుకోవాల్సిందేనని, అది పేమెంట్ అయినా, స్క్రీన్‌పై క్రెడిట్ అయినా తప్పదన్నాడు దేవీ శ్రీ ప్రసాద్. టైంకు పాట ఇవ్వలేదు.. టైంకు బ్యాక్ గ్రౌండ్ స్కోర్ ఇవ్వలేదు. టైంకు ప్రోగ్రామ్ రాలేదని ఎక్కువ కంప్లైట్స్ చేస్తూ ఉన్నాయి. మీకు నా మీద ప్రేమ ఉంది. ఆ ప్రేమ ఉన్నప్పుడు కంప్లైంట్స్ కూడా ఉంటాయన్నాడు డీఎస్పీ.

# రూమర్స్‌కు చెక్.. ఒకే ఫ్రేమ్‌లో ఐశ్వర్య -అభిషేక్ జంట..





బాలీవుడ్ స్టార్ జంట ఐశ్వర్య రాయ్ అభిషేక్ బచ్చన్ విడాకులు తీసుకోబోతున్నారంటూ గత కొంత కాలంగా వార్తలు హల్‌చల్ చేస్తున్న విషయం తెలిసిందే. అయితే, ఈ వార్తలపై ఇద్దరూ ఎప్పుడూ బహిరంగంగా స్పందించలేదు. తాజాగా ఈ రూమర్స్‌కు చెక్ పెడుతూ ఐశ్వర్య -అభిషేక్ జంట ఒకే ఫ్రేమ్‌లో దర్శనమిచ్చారు. వీరిద్దరూ కలిసి తాజాగా ఓ ఈవెంట్‌కు హాజరయ్యారు. ఇద్దరూ బ్లాక్ డ్రెస్‌లు ధరించి ఫొటోలకు ఫోజులిస్తూ సందడి చేశారు. ఐశ్వర్య తల్లి బృంద్య, అను రంజన్‌తో కలిసి ఈ స్టార్ జంట సెల్ఫీలు దిగారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి. కాగా, ఐశ్వర్యరాయ్, అభిషేక్ బచ్చన్ జంట విడాకులు తీసుకోబోతున్నదంటూ ఇటీవల వార్తలు తెగ హల్‌చల్ చేస్తున్నాయి. అభిషేక్ నటి నిమ్రత్ కౌర్‌తో రిలేషన్‌లో ఉన్నాడని.. ఈ క్రమంలోనే ఐష్ నుంచి విడిపోనున్నట్లుగా బాలీవుడ్ కోడై కూస్తున్నది. ఈ క్రమంలోనే ఏ పార్టీకి హాజరైనా బచ్చన్ ఫ్యామిలీ కుటుంబంతో సహా హాజరవుతున్నా.. ఐశ్వర్య మాత్రం కూతురు ఆరాధ్యతో కలిసి వేరుగా హాజరవడం ఈ వార్తలకు మరింత ఆజ్యంపోసినట్లయ్యింది. అలాగే, ఒక్కగానొక్క కూతురు ఆరాధ్య బర్త్ డే వేడుకలకు సైతం అభిషేక్ దూరంగా ఉన్నాడు. దీంతో ఈ జంట త్వరలో విడాకులు తీసుకోవడం ఖాయం అని అందరూ భావించారు. ఇంతలోనే ఇద్దరూ ఓ కార్యక్రమానికి హాజరై ఆ రూమర్స్‌కు చెక్ పెట్టారు. అభిషేక్– ఐశ్వర్యరాయ్ 2007లో వివాహం చేసుకున్నారు. 2011లో ఈ జంటకు ఆరాధ్య జన్మించింది. ఇటీవల ఆరాధ్య 13వ పుట్టిన రోజును తల్లి ఐశ్వర్యతో కలిసి సెలబ్రేట్ చేసుకున్నది. అయితే, బర్త్‌డే పార్టీ వేడుకల్లో అభిషేక్ మాత్రం ఎక్కడా కనిపించలేదు. ఐశ్వర్య ఆరాధ్య పుట్టిన తర్వాత ఐదేళ్లు సినిమాలకు దూరంగా ఉంది. 2015లో జబ్బా సినిమాలో మళ్లీ రీ ఎంట్రీ ఇచ్చింది. గత కొన్నేళ్లుగా ఎంపిక చేసిన చిత్రాల్లో మాత్రమే నటిస్తూ వస్తున్నది. సర్బ్‌జిత్, ఏదిల్ హై ముష్కిల్, ఫన్నీ ఖాన్, పొన్నియన్ సెల్వన్ తదితర ఫ్రాంచైజీల్లో నటించింది.

# గోపిచంద్ మలినేని..సన్నీ డియోల్ 'జాట్' టీజర్ రిలీజ్




గతేడాది గదర్2 సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న బాలీవుడ్ నటుడు సన్నీ డియోల్ ప్రస్తుతం వరుస ప్రాజెక్ట్‌లతో దూసుకుపోతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే బోర్డర్ 2 సినిమాలో నటిస్తున్న ఈ నటుడు తెలుగు దర్శకుడితో ఒక సినిమా చేస్తున్నాడు. జాట్ అంటూ వస్తున్న ఈ చిత్రానికి క్రాక్, వీరా సింహ రెడ్డి చిత్రాల దర్శకుడు గోపీచంద్ మలినేని దర్శకత్వం వహిస్తున్నాడు.. ఇప్పటికే మూవీ నుంచి ఫస్ట్ లుక్ విడుదల చేసిన చిత్రబృందం తాజాగా టీజర్‌ను వదిలింది. టీజర్ చూస్తే..సన్నీ డియోల్ పవర్ ఫుల్ రోల్‌లో కనిపించబోతున్నట్లు తెలుస్తుంది. ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నాయి. రణ్‌దీప్ హుడా ఈ సినిమాలో విలన్‌గా నటిస్తుండగా.. ఈ మూవీకి టాలీవుడ్ మ్యూజిక్ డైరెక్టర్ ఎస్ థమన్ సంగీతం అందిస్తున్నారు. రిషి పంజాబి సినిటోగ్రాఫర్ కాగా.. అవినాష్ కొల్ల ప్రొడక్షన్ డిజైనర్‌గా పని చేస్తున్నారు. కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా వస్తోన్న ఈ చిత్రంతో గోపీచంద్ మలినేని బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తుండటంతో ఇండస్ట్రీ అంతా ఆసక్తిగా ఎదురుచూస్తుంది.

# అల్లు అర్జున్ పుష్ప 2 ది రూల్ డామినేషన్ షురూ..

## అప్పుడే ఆర్‌ఆర్‌ఆర్ రికార్డ్ బ్రేక్..!




సుకుమార్ కాంపౌండ్ నుంచి వచ్చిన మోస్ట్ ఎవెయిటెడ్ సీక్వెల్ ప్రాజెక్ట్ పుష్ప 2 ది రూల్ . తెలుగు, తమిళం, మలయాళం, హిందీ, కన్నడ భాషల్లో గ్రాండ్‌గా విడుదలై పుష్ప 2 ది రూల్ అన్ని సెంటర్లలో హౌస్‌ఫుల్ షోలతో రన్ అవుతోంది. అల్లు అర్జున్ వన్ మ్యాన్ షోలా సాగుతుందని ఇప్పటివరకు వచ్చిన టాక్ చెబుతోంది. ట్రేడ్ సర్కిల్ కథనాల ప్రకారం ఓపెనింగ్ డేన నైజాం ఏరియాలో ఈ చిత్రం రూ.30 కోట్లు షేర్ రాబట్టింది. ఈ పాన్ ఇండియా డ్రామా ఇప్పటివరకు నైజాం ఏరియాలో (రూ.23.38 కోట్లు) ఉన్న ఆర్‌ఆర్‌ఆర్ (%===%)మార్జిన్‌ను అధిగమించేసి టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తోంది. ట్రేడ్ ఎనలిస్టుల కథనాల ప్రకారం పుష్ప 2 ఓపెనింగ్ వీకెండ్ ముగిసేనాటికి రూ.75 కోట్ల క్లబ్‌లోకి సులభంగా ఎంటరయ్యే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. ఇంకేంటి మరి పుష్ప 2 రానున్న రోజుల్లో తెలుగు సినిమా ఇండస్ట్రీ రికార్డులన్నింటిని చెరిపేస్తుందేమో చూడాలంటూ తెగ చర్చించుకుంటున్నారు సినీ జనాలు. ఇప్పటికే అభిమానుల డిమాండ్ మేరకు ముంబై, థానే, పూణే, అహ్మదాబాద్, ఢిల్లీ, కోల్‌కతా లాంటి ప్రధాన నగరాల్లోమిడ్‌నైట్ షోల (11.55 %జూఎ / 11.59 జూఎ%)ను కూడా యాడ్ చేశారని వార్తలు వచ్చాయని తెలిసిందే. మైత్రీ మూవీ మేకర్స్ భారీ బడ్జెట్‌తో వచ్చిన ఈ సీక్వెల్‌లో ఫహద్ ఫాసిల్, జగదీష్ ప్రతాప్ బండారి, జగపతిబాబు, ప్రకాశ్ రాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, రావు రమేశ్, ధనంజయ, షణ్ముఖ్, అజయ్, శ్రీతేజ్ ఇతర కీలక పాత్రల్లో నటించారు.

# అజిత్ స్పీడ్‌కు బ్రేక్ వేసిన హాలీవుడ్



కోలీవుడ్ స్టార్ హీరో అజిత్ కుమార్ వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. మగిజ్ తిరుమేని దర్శకత్వంలో తెరక్కుతున్న సినిమా 'విదాముయార్చి'. 62గా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో త్రిష కృష్ణన్ హీరోయిన్. ఈ సినిమాను లైకా ప్రొడక్షన్స్ సంస్థ నిర్మిస్తోంది. ఇందులో ఆరవ్, అర్జున్, రెజీనా, సంజయ్ దత్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇటీవల ఈ సినిమా టీజర్ రిలీజైన విషయం తెలిసిందే. దీనికి మంచి స్పందన కూడా వచ్చింది. ఇక సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకి తీసుకురావడమే బాకీ అనుకున్నారు. ఈ నేపథ్యంలోనే ఓ హాలీవుడ్ నిర్మాణ సంస్థ మేకర్స్ కి ఝలక్ ఇచ్చింది. ఇంతకీ ఏమైందంటే.. కోలీవుడ్ టాప్ హీరో అజిత్ కుమార్ లేటెస్ట్ ఫిల్మ్ 'విదాముయార్చి' సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకి వచ్చేందుకు సిద్ధమైంది. అయితే ఈ సినిమా హాలీవుడ్ మూవీ 'బ్రేక్ డౌన్'కి కాపీ అంటూ ఆ సినిమా ప్రొడ్యూసర్స్ లీగల్ పోరుకు సిద్ధమయ్యారు. దీంతో ఈ సినిమా విడుదలపై సందిగ్ధం ఏర్పడింది. ఒరిజినల్ మేకర్స్ నుండి ఎలాంటి పర్మిషన్స్ తీసుకోకుండా లైకా సంస్థ ఈ సినిమాని తెరకెక్కించడంపై పారామౌంట్ నిర్మాణ సంస్థ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇక ఈ సినిమా టీజర్‌ను గమనిస్తే.. హీరో అజిత్ కుమార్ డిఫరెంట్ అవతార్‌లో కనిపిస్తున్నారు. ప్రపంచమంతా నిన్ను నమ్మకపోయినా పరవాలేదు.. నిన్ను నువ్వు నమ్ముకో.. అనే కాన్సెప్ట్‌తో యాక్షన్ బేస్డ్ మూవీగా ఈ సినిమా తెరకెక్కినట్లుగా ఈ టీజర్ చూస్తుంటే తెలుస్తోంది. అజిత్ దేని కోసమో అన్వేషిస్తూ.. అడ్డువచ్చిన విలన్స్ భరతం పడుతూ.. తాను సాధించాల్సిన లక్ష్యం కోసం ఏం చేయటానికైనా, ఎంత దూరం వెళ్లటానికైనా, ఎవరినైనా ఎదిరించేలా ఇప్పటి వరకు కనిపించని ఓ వైవిధ్యమైన పాత్రలో కనిపిస్తున్నారు. టీజర్‌తో సినిమాపై ఉన్న అంచనాలు నెక్స్ట్ లెవల్‌కు చేరుకున్నాయి. సంక్రాంతికి మెప్పించే కంటెంట్ ఇందులో ఉందనేది ఈ టీజర్ ఓ క్లారిటీ ఇచ్చేస్తుంది. కోలీవుడ్ మ్యూజికల్ రాక్ స్టార్ అనిరుద్ సంగీతం ఈ సినిమాకు మెయిన్ హైలెట్ అయ్యేలా అనిపిస్తోంది.

# ఓటీటీలోకి కంగావా ఓలుక్కేయండి మరీ..!

సూర్య హీరోగా శివ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'కంగువా' ఫాంటసీ యాక్షన్ ఫిల్మ్‌గా ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ చిత్రం ప్రస్తుతం ఓటీటీలో స్ట్రీమింగ్‌కు సిద్ధమైంది. డిసెంబరు 8న ఈ మూవీ అమెజాన్ ప్రైమ్ వేదికగా అందుబాటులోకి రానుంది. ఈ మేరకు ప్రైమ్ వీడియో ఎక్స్ వేదికగా పోస్టర్‌ను పంచుకుంది. తెలుగుతోపాటు హిందీ, కన్నడ, తమిళం, మలయాళ భాషల్లో ఇది అందుబాటులో ఉండనున్నట్లు తెలుస్తోంది. విశాపటానీ కథానాయికగా నటించిన ఈ చిత్రంలో బాబీదేవోల్ విలన్‌గా కనిపించారు. ఫ్రాన్సిస్ (సూర్య) గోవాలో ఓ బౌంటీ హంటర్. పోలీసులు కూడా చేయలేని పనుల్ని చేసి, అందుకుగానూ వాళ్ల నుంచి డబ్బు తీసుకుంటూ కాలం గడుపుతుంటాడు. ఏంజెలా (దిశా పటానీ)దీ ఇదే పని. ఒకప్పుడు వీరిద్దరూ ప్రేమికులే. ఆ తర్వాత విడిపోయి ఎవరి దారులు వాళ్లు చూసుకుంటారు. ఫ్రాన్సిస్, తన స్నేహితుడు (యోగిబాబు)తో కలిసి ఓ బౌంటీ హంటింగ్ పనిపై ఉన్నప్పుడే జీటా అనే బాలుడిని కలుసుకుంటారు. ఫ్రాన్సిస్, జీటా కలుసుకోగానే ఇద్దరికీ ఏదో తెలియని సంబంధం ఉన్న భావన కలుగుతుంది. ఆ తర్వాత ఆ బాలుడి ప్రాణానికి ప్రమాదం ఉందని అర్థమవుతుంది. మరి జీటాని కాపాడటానికి ఫ్రాన్సిస్ ఎలాంటి సాహసాలు చేశాడు. ఈ జీటాని వెంటాడుతున్నది ఎవరు? ఫ్రాన్సిస్, జీటా, 1070 సంవత్సరాల నాటి ప్రణవకోన యువరాజు కంగువా (సూర్య)కి మధ్య సంబంధం ఏమిటి? తదితర విషయాలు తెలియాలంటే సినిమాపై ఓ లుక్కేయాల్సిందే!

EDITOR, PRINTED, PUBLISHED AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, PRINTED AT MEGHA PRINTERS, H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, YAADHARTHAVAADHI@GMAIL.COM TELTEL/02022,
RNI/2023/85376 # 11-52, INDIRA NAGAR PRASHANTH NAGAR, SIDDIPET-502103, PUBLISHED FROM: H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, TELANGANA STATE. CELL:8500765666, 9491330519.